


# శివసూర్య


SHIVA SURYA TELUGU DAILY

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక





శివసూర్య

విలేకర్లు కావలెను

కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.

ఎడిటర్ : బి. శివరాముడు

9494741301, 9346185399.



కర్నూలు సంపుటి : 03, సంచిక : 272 ఛీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూ/ శుక్రవారం - 12 - జూన్ - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## బీజేపీ ఇప్పుడు ఓటు చోరీ కాదు.. సీటు చోరీ చేస్తోంది



ఢిల్లీ, దేశ సమస్యలు, విద్యావ్యవస్థలో లోపాలపై రానున్న రెండు, మూడు నెలలపాటు దేశవ్యాప్తంగా ఆందోళనలు, ప్రచారాలు నిర్వహిస్తామని కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ తెలిపారు. దేశంలో ప్రస్తుతం ఉన్న సమస్యలకు ప్రధాని మోదీ వెంటనే సమాధానం చెప్పాలని అన్నారు. మోదీ సర్కార్‌లో ప్రజలు, ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉన్నాయిని ఆరోపించారు. గురువారం ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించారు. మిగతా..2లో

## నౌకలపై దాడులు ఆపండి

### గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలపై భారత్ తీవ్ర ఆగ్రహం




ఢిల్లీ: గల్ఫ్ ఆఫ్ ఒమన్, దాని పరిసర జలాల్లో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడుల కారణంగా భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోవడంపై కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. అమెరికా జరిపిన ఓ దాడిలో ముగ్గురు భారతీయులు మరణించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మిగతా..2లో

## అత్యధిక వేడి ముప్పున్న ప్రపంచ టాప్-30 నగరాల్లో హైదరాబాద్!




ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ అధ్యయనంలో వెల్లడి

వేగంగా పెరిగిన నగరీకరణ, పచ్చదనం తగ్గడమే ప్రధాన కారణాలు

ఈ వేసవిలో రికార్డు స్థాయిలో 47 రోజులు 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు

# ఢిల్లీ షేక్ అయ్యేలా పవన్ సేన గళం..




అమరావతి: దేశ రాజధాని హస్తిన రాజకీయాల్లో ఇప్పుడు ఒక ప్రాంతీయ పార్టీ పేరు మారుమోగుతోంది. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఈసారి ఏకంగా ఢిల్లీ వేదికగా సరికొత్త పొలిటికల్ బాంబ్ పేల్చబోతున్నారు. సుమారు 150 మంది పార్టీ ముఖ్య నేతలతో కలిసి మూడు రోజుల పాటు ఆయన హస్తినలో చేయబోయే హడావుడి వెనుక ఒక బలమైన ఎజెండా ఉంది. ప్రాంతీయ పార్టీలు సాధారణంగా నిధుల కోసమో, రాష్ట్ర ప్రాజెక్టుల కోసమో ఢిల్లీ వెళ్లడం చూస్తుంటాం. కానీ, పవన్ కల్యాణ్ ఒక సరికొత్త పొలిటికల్ ఐడియాలజీని దేశానికి పరిచయం చేయడానికి వెళ్తుండటమే ఇక్కడ అసలు ట్విస్ట్. పవన్ కల్యాణ్ సుదీర్ఘ ఆలోచనల నుంచి పుట్టిన సరికొత్త భావజాలమే ఈ 'సేన గళం'. ఇది కేవలం ఒక రాజకీయ విభాగం మాత్రమే కాదు.. దేశంలోని నూతన తరం యువత మనోభావాలకు అద్దం పట్టే ఒక వేదిక. ప్రస్తుతం ఉన్న యువత పాతకాలపు కుల, ప్రాంతీయ సమీకరణాల కంటే పారదర్శకతను, రాజ్యాంగ విలువలని ఎక్కువగా కోరుకుంటోంది. వారి ఆశయాలకు ఒక పొలిటికల్ షేప్ ఇస్తూ.. జనసేన కేవలం ఏపీకే పరిమితమైన ప్రాంతీయ శక్తే కాదు, దేశవ్యాప్త యువత ఆలోచనలను ప్రభావితం చేయగల జాతీయ స్థాయి సిద్ధాంతాలున్న పార్టీ అని చాటిచెప్పడమే ఈ 'సేన గళం' ముఖ్య ఉద్దేశం. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఒక కొత్త వికృత ధోరణి కనిపిస్తోంది. ఎవరో వ్యక్తిగతంగా తప్పు చేస్తే.. దాన్ని ఒక సామాజిక వర్గానికి ఆపాదిస్తూ సోషల్ మీడియా వేదికగా కులాల మధ్య చిచ్చులు పెడుతున్నారు. ఇలాంటి చీప్ పాలిటిక్స్‌ను పవన్ కల్యాణ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తప్పు చేసిన వాడిని శిక్షించాలి తప్ప, సమాజాన్ని విడదీయకూడదనే హెల్తీ మెసేజ్‌ను ఆయన బలంగా నమ్ముతున్నారు. ఈ సరికొత్త సామాజిక సామరస్య సందేశాన్ని నేషనల్ మీడియా ముఖంగా దేశవ్యాప్తంగా చర్చకు పెట్టడమే పవన్ కల్యాణ్ ప్రధాన లక్ష్యం.

# హైదరాబాద్‌కు ఐఐఎం కావాలి.. కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

- ★11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నా సీఎం రేవంత్‌రెడ్డి
- ★రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు
- ★వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలి
- ★యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు
- ★రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం



ఢిల్లీ,: దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పైసలు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు.

'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలి..

దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. మిగతా..2లో

# తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్: కేటీఆర్

- ❄నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో భారీగా కురిసిన తొలి వాన
- ❄చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయమ య్యాయన్న కేటీఆర్
- ❄కాంగ్రెస్ సర్కార్ కేవలం రాజకీయాలపైనే దృష్టి పెడుతోందని విమర్శ




హైదరాబాద్: నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో కురిసిన తొలి పెద్ద వానకే నగరం అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. మిగతా..2లో

## పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు?




హైదరాబాద్, : కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు.

## కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు.. 'టీఆర్ఎస్'పై ముప్పేట దాడి




- ★కవిత కొత్త పార్టీ 'తెలంగాణ రక్షణ సేన'కు పేరు చిక్కులు
- ★'టీఆర్ఎస్' పేరు తమదేనంటూ అభ్యంతరం వ్యక్తం చేసిన బీఆర్ఎస్
- ★మహారాష్ట్రకు చెందిన ఓ పార్టీ కూడా అదే పేరు కోసం దరఖాస్తు
- ★కవిత పార్టీ పేరుపై ఈసీకి వందలాది ప్రజా అభ్యంతరాలు

## దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి.. బీజేపీపై వైఎస్ షర్మిల ఫైర్



- ➢రాజ్యసభ సీటు అంశంపై బీజేపీ అనవసరంగా స్పందిస్తోందని విమర్శ
- ➢కేంద్ర ప్రభుత్వ 12 వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ము బీజేపీకి ఉందా అని ప్రశ్న
- ➢ధరల పెరుగుదల, నిరుద్యోగం, మహిళల భద్రతపై కేంద్రాన్ని నిలదీత
- ➢లక్షల కోట్ల అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- ➢విభజన రాజకీయాలు చేసే బీజేపీకి ప్రజాభిమానం ఉండదని వ్యాఖ్య

అమరావతి: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాజ్యసభ సీటు గురించి బీజేపీ నేతలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, కేంద్ర ప్రభుత్వ 12 ఏళ్ల వైఫల్యాలపై సమాధానం చెప్పే దమ్ముందా అని సవాల్ విసిరారు. ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. మిగతా..2లో

# పరీక్షల అక్రమాలపై దేశవ్యాప్త ఉద్యమం.. విద్యా మేనిఫెస్టో విడుదల చేయనున్న కాక్రోచ్ పార్టీ

## ప్రకటించిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే

- ●పుణే నుంచి ఉద్యమం ప్రారంభం కానున్నట్లు వెల్లడి
- ●పేపర్ లీక్‌లపై కఠిన చర్యలకు డిమాండ్
- ●ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందేనన్న దీప్కే
- ●జూన్ 20న జంతర్‌మంతర్‌లో భారీ ఆందోళన




ఢిల్లీ: పరీక్షల నిర్వహణలో అక్రమాలు, పేపర్ లీక్‌లు, ఫలితాల జాప్యాలపై దేశవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు 'కాక్రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ప్రకటించారు. పుణేలోని సావిత్రిభాయి యూనివర్సిటీ ప్రాంగణంలో సాయంత్రం ఈ ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ విద్యా మేనిఫెస్టోను

## లక్షలాది మంది జీవితాలతో ఆడుకున్నారు.. డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ దర్యాప్తు జరిపించాలి: వైఎస్ జగన్




- ▸▸మెగా డీఎస్సీలో భారీ కుంభకోణం జరిగిందన్న వైఎస్ జగన్
- ▸▸నియామక ప్రక్రియపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్
- ▸▸స్పోర్ట్స్ కోటాలో అక్రమాలకు పాల్పడి తమవారికి ఉద్యోగాలిచ్చారని ఆరోపణ
- ▸▸చంద్రబాబు, లోకేశ్‌లే ముద్దాయిలు కాబట్టి న్యాయం జరగదని వ్యాఖ్య

## నౌకలపై దాడులు ఆపండి
## గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలపై భారత్ తీవ్ర ఆగ్రహం

మొదటి పేజి తరువాయి

అమెరికా జరిపిన ఓ దాడిలో ముగ్గురు భారతీయులు మరణించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇటువంటి దాడులను వెంటనే నిలిపివేయాలని, దౌత్య మార్గాల ద్వారా శాంతిని నెలకొల్పాలని భారత విదేశాంగ శాఖ పిలుపునిచ్చింది. బుధవారం ఒమన్ తీరంలో 'ఎంటీ సెటెబెల్లో' అనే ఆయిల్ ట్యాంకర్‌పై అమెరికా బలగాలు దాడి చేశాయి. అమెరికా ఆంక్షలను ఉల్లంఘించి, ఈ నౌక ఇరాన్ నుంచి చమురు రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ దాడిలో డెక్ క్యాడెట్ ఆదిత్య శర్మ, ఇంజిన్ ఫిట్టర్ శివానంద్ చౌరాసియా, చీఫ్ ఇంజనీర్ పట్నాల సురేష్ అనే ముగ్గురు భారతీయ నావికులు ప్రాణాలు కోల్పోయారు. నౌకలోని మరో 21 మంది భారత సిబ్బందిని సురక్షితంగా రక్షించారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన భారత్, న్యూఢిల్లీలోని అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసి తన నిరసనను వ్యక్తం చేసింది. గడిచిన కొద్ది రోజుల్లో భారతీయులు ఉన్న మూడు నౌకలపై దాడులు జరిగినట్లు షిప్పింగ్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. జూన్ 8న 'మారివెక్స్' నౌకలో మంటలు చెలరేగగా, అందులోని 24 మంది భారత సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. గురువారం షినాస్ పోర్టు వద్ద 'ఎంటీ జల్వీర్' నౌకపై దాడి జరగ్గా, ఒమన్ అధికారులు స్పందించి 20 మంది భారత సిబ్బందిని రక్షించారు. వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. నావికుల భద్రతకు, అంతర్జాతీయ జలాల్లో నౌకల స్వేచ్ఛాయుత ప్రయాణానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ నొక్కి చెప్పింది. ప్రస్తుతం హర్మూజ్ జలసంధిలో 13 భారతీయ నౌకలు, 562 మంది భారత నావికులు ఉన్నారని అధికారులు తెలిపారు. ప్రభావిత సిబ్బందికి అవసరమైన సహాయం అందించేందుకు ఒమన్ అధికారులతో భారత ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటోంది.

## అత్యధిక వేడి ముప్పున్న ప్రపంచ టాప్-30 నగరాల్లో హైదరాబాద్!

ఢిల్లీ: ప్రపంచంలో అత్యధిక ఉష్ణోగ్రతల ముప్పును ఎదుర్కొంటున్న నగరాల జాబితాలో హైదరాబాద్ కూడా చేరింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ తాజాగా వెల్లడించిన ఒక అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉష్ణ ప్రమాదాలు పొంచి ఉన్న 30 నగరాలలో హైదరాబాద్ ఒకటిగా నిలిచింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వేగవంతమైన పట్టణీకరణ వల్ల తలెత్తుతున్న పర్యావరణ ముప్పులకు ఈ నివేదిక అద్దం పడుతోంది. 'మూవింగ్ బియాండ్ ఎక్స్‌పోజర్' పేరిట ప్రపంచవ్యాప్తంగా 205 ప్రధాన నగరాలపై ఈ పరిశోధన నిర్వహించారు. కేవలం గరిష్ఠ ఉష్ణోగ్రతలు కాకుండా, నగరాల్లోని కూలింగ్ సదుపాయాలు, పచ్చదనం, సామాజిక-ఆర్థిక పరిస్థితులు వంటి వివిధ అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ నివేదికను రూపొందించారు. ఒక కోటికి పైగా జనాభా కలిగిన హైదరాబాద్ నగరానికి 'హీట్ వల్నరబిలిటీ ఇండెక్స్'లో 0.68 స్కోర్ లభించింది. ఈ జాబితాలో కైరో, మనీలా వంటి అంతర్జాతీయ నగరాల సరసన హైదరాబాద్ నిలిచింది. భారత్‌లోని అహ్మదాబాద్, నాగ్‌పూర్, మదురై నగరాల్లో హైదరాబాద్ కంటే ఎక్కువ ముప్పు ఉన్నట్టు ఈ నివేదిక స్పష్టం చేసింది. కాగా ముంబై, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ వంటి నగరాల పరిస్థితి కాస్త మెరుగ్గా ఉన్నట్లు వెల్లడైంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఉష్ణ ముప్పును ఎదుర్కొంటున్న టాప్-50 నగరాల్లో 14 భారత్‌కు చెందినవే కావడం గమనార్హం. ఈ ఏడాది వేసవిలో హైదరాబాద్ నగరం గత దశాబ్ద కాలంలో ఎన్నడూ లేనంతటి తీవ్రమైన ఎండలను చవిచూసింది. ఏప్రిల్ 1 నుంచి జూన్ 5 మధ్యకాలంలో సుమారు 47 రోజులు పాటు ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌ను దాటాయి. నగరం వేగంగా విస్తరించడం, పచ్చదనం క్షీణించడం, తగ్గిన కూలింగ్ సదుపాయాలు అందరికీ అందుబాటులో లేకపోవడం వంటి కారణాలు ఈ ముప్పును మరింత తీవ్రం చేస్తున్నాయని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నగరాలు తక్షణమే స్పందించి పచ్చదనాన్ని పెంచాలని, అందరికీ అందుబాటులో ఉండేలా కూలింగ్ సదుపాయాలను మెరుగుపరచాలని ఈ అధ్యయనం సూచిస్తోంది.

## తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్: కేటీఆర్

హైదరాబాద్: నైరుతి రుతుపవనాల రాకతో హైదరాబాద్‌లో కురిసిన తొలి పెద్ద వానకే నగరం అతలాకుతలమైంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శనాస్త్రాలు సంధించారు. 'తొలి వానకే చేతులెత్తేసిన సర్కార్' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ శాఖను తన వద్దే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నగర ప్రజలు గంటల తరబడి ట్రాఫిక్‌లో నరకం చూస్తున్నా కనీస బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వర్షాకాలం కంటే ముందే ఎస్ఎన్‌డీపీ, ఎస్ఆర్‌డీపీ పథకాల ద్వారా నాలాల పూడికతీత, వ్యర్థాల తొలగింపు పనులను పక్కాగా సమీక్షించేవాళ్లమని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పద్ధతులను పూర్తిగా గాలికొదిలేయడం వల్లే చిన్నపాటి వర్షానికే రోడ్లన్నీ జలమయమయ్యాయని ఆరోపించారు. తెలంగాణ ఆర్థిక ఇంజన్ అయిన హైదరాబాద్ ప్రగతిని రేవంత్ సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, పరిపాలనను వదిలేసి కేవలం రాజకీయాల పైనే దృష్టి పెడుతోందని ఆరోపించారు. వర్షం పడగానే గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, విద్యుదాఘాతాల వల్ల ప్రాణాలు కోల్పోతున్న ఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వానికి ముందస్తు సన్నద్ధత ఎక్కడ ఉందని నిలదీశారు. పాలనను పక్కనబెట్టి ప్రతిపక్షాలపై కక్షసాధింపులకు ప్రాధాన్యమిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. ఈ తొలి వాన రాజకీయం ఇప్పుడు తెలంగాణలో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య లొల్లిని మరింత ముదిరేలా చేసింది.

## పరీక్షల అక్రమాలపై దేశవ్యాప్త ఉద్యమం..
## విద్యా మేనిఫెస్టో విడుదల చేయనున్న కాక్రోచ్ పార్టీ

మొదటి పేజి తరువాయి



ఈ సందర్భంగా పార్టీ విద్యా మేనిఫెస్టోను కూడా విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. రాజ్యాంగ పరిధిలోనే శాంతియుతంగా నిరసనలు చేపడతామని దీప్కే స్పష్టం చేశారు. ప్రశ్నాపత్రాల లీకేజీలను అరికట్టడం, పరీక్ష ఫలితాలను సకాలంలో విడుదల చేయడం, నియామకాలు, ప్రవేశ పరీక్షల్లో పారదర్శకత పెంచడం, పరీక్షల నిర్వహణ సంస్థల జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలకు మేనిఫెస్టోలో ప్రాధాన్యం ఇచ్చామని వివరించారు. పరీక్షల నిర్వహణలో లోపాల వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా ఈ మేనిఫెస్టోలో ప్రస్తావించామని చెప్పారు. పుణే నుంచి ప్రారంభమయ్యే ఈ ఉద్యమాన్ని దేశంలోని పలు నగరాలకు విస్తరించనున్నట్లు వెల్లడించారు. జైపూర్, లక్నో, అమృత్‌సర్, బెంగళూరు నగరాల్లో కార్యక్రమాలు నిర్వహించిన తర్వాత జూన్ 20న ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో భారీ ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని దీప్కే స్పష్టం చేశారు. కోటి మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందని ఆరోపించారు. ప్రభుత్వంతో చర్చలకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అయితే తమ సమస్యలను వినే బదులు ప్రభుత్వం సోషల్ మీడియా ఖాతాలపై చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని దీప్కే కోరారు. తమ సంస్థను తేలిగ్గా తీసుకోకుండా విద్యార్థుల ఆందోళనలకు స్పందించాలని అన్నారు. ఇటీవల పరీక్షలకు సంబంధించిన అంశాలపై సోషల్ మీడియాలో తమ సంస్థకు మంచి గుర్తింపు లభించిందని, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం యువత ఆధ్వర్యంలో పనిచేస్తున్న వేదికగా ఎదుగుతోందని పేర్కొన్నారు.

## పనిచేయని సీఎంకు ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు?

మొదటి పేజి తరువాయి



ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యూడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకు? అని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

## బీజేపీ ఇప్పుడు ఓటు చోరీ కాదు.. సీటు చోరీ చేస్తోంది

మొదటి పేజి తరువాయి

గురువారం ఢిల్లీ ఇందిరా భవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై కాంగ్రెస్ అగ్రనేతలు చర్చించారు. మూడు గంటల పాటు సుదీర్ఘంగా ఈ భేటీ కొనసాగింది. ఈ సమావేశంలో చర్చించిన విషయాలపై మీడియాతో కేసీ వేణుగోపాల్ మాట్లాడారు.

మూడు, నాలుగు రోజుల్లో కార్యాచరణ..

దేశవ్యాప్త ఆందోళనలు, ప్రచారాలకు సంబంధించి మూడు, నాలుగు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లో పరిస్థితులు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారాయని విమర్శించారు. కోర్టు నోటీసు ఆధారంగా చేసుకుని ఎఫ్ఐఆర్ లేకపోయినా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ధ్వజమెత్తారు. బీజేపీ అభ్యర్థి నామినేషన్ పత్రాలు సరిగా నింపకపోయినా ఆ నామినేషన్ అంగీకరించారని ఆగ్రహించారు. లోపాలున్నా బీజేపీ అభ్యర్థి నామినేషన్ స్వీకరించి.. ఎఫ్ఐఆర్ నమోదు కానీ కేసును సాకుగా చూపిస్తూ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మండిపడ్డారు.

ఆ నామినేషన్ తిరస్కరణపై పోరాడతాం..

దేశంలో ప్రజాస్వామ్యం దయనీయ పరిస్థితుల్లో ఉందని కేసీ వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ గురించి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడానికి వెళ్తే



కార్యాలయం లోపలికి ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణపై రాజకీయంగా, న్యాయపరంగా పోరాడతామని అన్నారు. ఇతర పార్టీల్లో గెలిచిన ఎంపీలను బీజేపీ ఎంపీలుగా మార్చుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటివరకు ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ఇప్పుడు సీటు చోరీకి పాల్పడుతోందని ఆక్షేపించారు. దేశంలో ఉన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో చర్చించామని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ, పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరలు, ఆర్థిక సంక్షోభం అంశాలపై మాట్లాడామని తెలిపారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా కేంద్రప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగం బాగా పెరిగిపోతుందని చెప్పుకొచ్చారు.

దేశ యువత భవిష్యత్తు ఆందోళనలో ఉంది..

దేశ యువత భవిష్యత్తు ఆందోళనలో ఉందని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. పేపర్ లీకుల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రంగా ప్రభావితం అయ్యారని చెప్పారు. నీట్ పరీక్ష లీక్‌పై కేంద్ర విద్యాశాఖ మంత్రి కనీసం నైతిక బాధ్యత కూడా వహించడం లేదని ఆగ్రహించారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేపర్ లీక్ అంశాలు దేశంలో ఇప్పుడు ఉన్న ప్రధాన సమస్యలని ప్రస్తావించారు. రానున్న రెండు, మూడు నెలల్లో విద్యావ్యవస్థ లోపాలపై దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతోందని... కానీ కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఉపశమన చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు. భారత్ - అమెరికా వాణిజ్య ఒప్పందం వల్ల మన రైతాంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్త ఆందోళనల ప్రచార కార్యక్రమంలో పాల్గొంటారని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు.

అందుకే మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ: ఎంపీ జైరాం రమేశ్

మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ విమర్శించారు. మధ్యప్రదేశ్ హోంమంత్రి రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో కూర్చుని మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

## హైదరాబాద్‌కు ఐఐఎం కావాలి.. కేంద్రానికి సీఎం రేవంత్ విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. కులాల మధ్య గోడలు కూల్చేందుకే ప్రతి నియోజకవర్గంలో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు.

ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నాం..

టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని



సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## లక్షలాది మంది జీవితాలతో ఆడుకున్నారు.. డీఎస్సీ స్కామ్‌పై సీబీఐ దర్యాప్తు జరిపించాలి: వైఎస్ జగన్

అమరావతి: ఏపీ మెగా డీఎస్సీ పరీక్ష, నియామకాల ప్రక్రియలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, దీనిపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)తో విచారణ జరిపించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ డిమాండ్ చేశారు. నేడు ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, డీఎస్సీకి సంబంధించి వెలుగులోకి వస్తున్న వాస్తవాలు అత్యంత దిగ్భ్రాంతికరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం కుంభకోణాలతో లక్షలాది మంది అభ్యర్థుల నమ్మకాన్ని వమ్ము చేసిందని, ప్రతిభావంతులైన నిరుద్యోగుల జీవితాలను తీవ్రంగా దెబ్బతీసిందని జగన్ ఆరోపించారు. ఇంతటి దారుణమైన నియామక ప్రక్రియను ఎక్కడా చూడలేదని అన్నారు. "అబద్ధాలు, మోసం, దగా, వెన్నుపోటు, కుంభకోణాలకు చొక్కా, ప్యాంటు వేస్తే అది చంద్రబాబు అవుతారు" అని ఆయన విమర్శించారు. లక్షలాది మంది యువత ఆశలు, భవిష్యత్తు ముడిపడి ఉన్న డీఎస్సీ వంటి ప్రక్రియలో కూడా అవినీతి, అక్రమాలకు పాల్పడటం అత్యంత దారుణమని అన్నారు.

'మేమూ బొద్దింకలమే.. జనరేషన్ జెడ్ చూస్తోంది'

ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను జనరేషన్ జెడ్ (+వఅ ౹) గమనిస్తోందని చంద్రబాబు గుర్తుంచుకోవాలని జగన్ హెచ్చరించారు. "చంద్రబాబూ గుర్తుంచుకో, ఇది జెన్ జెడ్. జెన్ ఆల్ఫా కూడా వస్తోంది. తప్పులు ఒప్పుకోకుండా ఇబ్బంది పెడితే బొద్దింకలు తిరగబడతాయి" అని వ్యాఖ్యానించారు. నీట్ పేపర్ లీక్ తర్వాత



ఆన్‌లైన్‌లో మొదలైన 'జనతా కాక్రోచ్ పార్టీ' ఉద్యమం గురించి ప్రస్తావించగా, "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేం కూడా బొద్దింకలమే. యువతకు అన్యాయం జరిగితే వారు ఇలాంటి మార్గాలనే ఎంచుకుంటారు" అని జగన్ పేర్కొన్నారు.

అక్రమాలపై జగన్ వివరణ

డీఎస్సీ అక్రమాలపై జగన్ వివరంగా మాట్లాడుతూ.. 1995 నుంచి చంద్రబాబు పాలన లీకులు, అవినీతితోనే నిండిపోయిందన్నారు. ఈసారి డీఎస్సీ కన్వీనర్‌ను పక్కనపెట్టి, ప్రశ్నపత్రం రూపకల్పన, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్‌కు అప్పగించారని, ఒకే అధికారి చేతిలో కీలక అధికారాలు కేంద్రీకరించి పారదర్శకతను దెబ్బతీశారని ఆరోపించారు. ప్రశ్నపత్రం ఎంతమంది చేతుల్లోకి వెళ్లింది, ఎంత డబ్బు చేతులు మారింది అనే విషయాలు థర్డ్ పార్టీ ఏజెన్సీ విచారణలోనే తెలుతాయన్నారు. స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయంటూ జగన్ ధ్వజమెత్తారు. "స్పోర్ట్స్ కోటా అభ్యర్థులకు అర్హత పరీక్ష రాయాల్సిన అవసరం లేదని, కేవలం పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఉంటే చాలని జీవోలు ఇచ్చి తమకు కావాల్సిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇచ్చిన కాలేజీ, యూనివర్సిటీ, జిల్లా స్థాయి పోటీల పార్టిసిపేషన్ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు ఇచ్చారు. మరోవైపు, జాతీయ క్రీడల్లో బంగారు పతకాలు సాధించి ఇంటర్వ్యూలకు పిలిపించిన నిజమైన అభ్యర్థులకు ఉద్యోగాలు రాలేదు. మొత్తం 270 మంది అర్హత పరీక్ష రాయకుండానే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు పొందారు" అని జగన్ వివరించారు.

సీబీఐ విచారణే శరణ్యం

తమ హయాంలో నోటిఫికేషన్ నుంచి నియామక పత్రాలు ఇచ్చే వరకు కేవలం నాలుగు నెలల్లో 1.30 లక్షల ఉద్యోగాలను ఎలాంటి లోపాలు లేకుండా భర్తీ చేశామని జగన్ గుర్తుచేశారు. డీఎస్సీ వ్యవహారంలో చంద్రబాబు, విద్యాశాఖ మంత్రిగా ఉన్న ఆయన కుమారుడు లోకేశ్ ముద్దాయిలని, వారే తీర్పు చెబితే న్యాయం జరగదని, అందుకే సీబీఐ విచారణ డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు. జూన్ 12న తలపెట్టిన 'వెన్నుపోటుకు రెండేళ్లు' నిరసన కార్యక్రమంలో ఈ డీఎస్సీ అక్రమాల అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## కవిత కొత్త పార్టీకి పేరు చిక్కులు..
## 'టీఆర్ఎస్'పై ముప్పేట దాడి

హైదరాబాద్: కవిత ప్రతిపాదించిన కొత్త రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్)కు ఆరంభంలోనే అడ్డంకులు ఎదురవుతున్నాయి. పార్టీ పేరు చుట్టూ తీవ్ర వివాదం నెలకొనడంతో, ఈ అంశం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 'టీఆర్ఎస్' అనే పేరును ఇతరులకు కేటాయించవద్దంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) పలు వైపుల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తాయి. ఈ వివాదంలో ప్రధానంగా భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'టీఆర్ఎస్' అనే పేరు 14 ఏళ్ల తెలంగాణ ఉద్యమ చరిత్రతో, ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని పేర్కొంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ తమ పార్టీని ప్రజలు 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని, కాబట్టి ఆ పేరును వేరొకరికి కేటాయించవద్దని కోరుతూ ఈసీకి అధికారికంగా ఫిర్యాదు చేసింది. మరోవైపు, కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే మహారాష్ట్ర సోలాపూర్‌కు చెందిన 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' అనే సంస్థ కూడా 'టీఆర్ఎస్' అనే పేరు కోసం ఈసీకి దరఖాస్తు చేసుకోవడం గమనార్హం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు దరఖాస్తు చేసినట్లు తెలియవచ్చింది. ఇవి మాత్రమే కాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటన ఆధారంగా సుమారు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఈసీకి అందినట్లు సమాచారం. అదే సమయంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో పార్టీ కూడా 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త నామాన్ని వాడటంపై అభ్యంతరం తెలుపుతూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ పరిణామాల నేపథ్యంలో, తమ వాదనలు వినిపించేందుకు కవిత ప్రతినిధుల బృందం త్వరలో ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతోంది. ఒకే పేరుపై ఇన్ని వైపుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న తరుణంలో కవిత తన కొత్త పార్టీకి 'టీఆర్ఎస్' పేరును దక్కించుకుంటారా లేదా అన్నది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

## దమ్ముంటే 12 వైఫల్యాలపై జవాబివ్వండి.. బీజేపీపై వైఎస్ షర్మిల ఫైర్

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆమె గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యసభ సీటు అనేది మాట ఇచ్చిన వారికి, తీసుకున్న వారికి సంబంధించిన వ్యక్తిగత విషయమని, మధ్యలో బీజేపీ నేతల అసహనం, అతి స్పందన ఎందుకని షర్మిల ప్రశ్నించారు. తాము ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తుంటే, సమాధానం చెప్పలేక అర్థం పర్థం లేని అంశాలను తెరపైకి తెచ్చి బీజేపీ తన సంస్కారాన్ని బయటపెట్టుకుంటోందని విమర్శించారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే, కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన 12 వైఫల్యాలపై చర్చకు రావాలని, పుండు మీద కారం చల్లే చేష్టలు మానుకోవాలని హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వ పాలనపై షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు. "రైళ్లు, రహదారులు అని గొప్పలు చెప్పడం కాదు, నిత్యావసరాల ధరలు 300 శాతం ఎందుకు పెరిగాయో చెప్పాలి. అతిపెద్ద స్టార్టప్ దేశమని చెప్పుకోవడం కాదు, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఎందుకు ఇవ్వలేకపోయారో సమాధానం చెప్పాలి. డీబీటీల గురించి కాదు, దేశవ్యాప్తంగా 28 సార్లు జరిగిన పేపర్ లీకుల గురించి మాట్లాడాలి. మహిళా సాధికారిత అని సమర్థించుకోవడం కాదు, ఏటా జరుగుతున్న 5 లక్షల అఘాయిత్యాలపై జవాబివ్వాలి" అని ఆమె నిలదీశారు. అంతేకాకుండా, దేశ ఆర్థిక పరిస్థితిపైనా షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. "తెచ్చిన లక్షల కోట్ల అప్పులు ఎక్కడ ఖర్చు చేశారో శ్వేతపత్రం ఇవ్వాలి. దేశీయ ఆర్థిక వృద్ధి మెరుగ్గా ఉంటే, డాలర్‌తో రూపాయి విలువ రెండింతలు ఎందుకు పతనమైంది? పీఎం కిసాన్ నిధులతో రైతులను ఆదుకుంటే, ఏటా 12 వేల మంది రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు?" అని ఆమె ప్రశ్నించారు. విభజన రాజకీయాల గురించి బీజేపీ మాట్లాడటం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్టు' ఉందని షర్మిల ఎద్దేవా చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టి, ఓటు బ్యాంకు రాజకీయాలు చేసేది ఎవరో దేశ ప్రజలందరికీ తెలుసన్నారు. ఎన్నికల కమిషన్ వంటి రాజ్యాంగ సంస్థలను కీలుబొమ్మలుగా మార్చుకుని, ఓట్లు, సీట్ల చోరీకి పాల్పడుతున్నంత కాలం బీజేపీకి ప్రజాభిమానం లభించదని, వారికి దక్కేవి దొంగ సర్టిఫికెట్లు మాత్రమేనని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ అంకితభావంతో ఉందని, ప్రజా ఉద్యమ గొంతుక తమదేనని షర్మిల స్పష్టం చేశారు.

## ఢిల్లీ షేక్ అయ్యేలా పవన్ సేన గళం..


మొదటి పేజి తరువాయి



ఈ సరికొత్త సామాజిక సామరస్య సందేశాన్ని నేషనల్ మీడియా ముఖంగా దేశవ్యాప్తంగా చర్చకు పెట్టడమే పవన్ కల్యాణ్ ప్రధాన లక్ష్యం. ఈ ఢిల్లీ టూర్ వెనుక కేవలం ఐడియాలజీ మాత్రమే కాదు.. పక్కా పొలిటికల్ స్కెచ్ కూడా ఉంది. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వానికి అత్యంత నమ్మకమైన భాగస్వామిగా ఉన్న పవన్, ఒకేసారి 150 మంది క్యాడర్‌తో ఢిల్లీలో ల్యాండ్ అవ్వడం ద్వారా తన పొలిటికల్ స్ట్రెంత్‌ను బీజేపీ పెద్దలకు చూపించబోతున్నారు. ఏపీలో టీడీపీతో కలిసి సక్సెస్‌ఫుల్‌గా ప్రభుత్వం నడుపుతున్నప్పటికీ, జాతీయ స్థాయిలో జనసేనకు అంటూ ఒక ప్రత్యేక అస్తిత్వాన్ని, గుర్తింపును కాపాడుకునే వ్యూహం ఇందులో కనిపిస్తోంది. గత ఎన్నికల్లో సాధించిన 100 శాతం స్ట్రైక్ రేట్‌తో ఇప్పటికే పవన్ గ్రాఫ్ జాతీయ స్థాయిలో పీక్స్‌లో ఉంది. సనాతన ధర్మం, పర్యావరణం, గుడ్ గవర్నెన్స్ వంటి అంశాలపై ఆయన విజన్‌కు ఈ 'సేన గళం' పర్యటన ఒక లాంచ్ ప్యాడ్‌లా మారబోతోంది.

## హైదరాబాద్ లో పాలు తాగి
## మూడు రోజులు ఆసుపత్రిపాలయ్యాను

హైదరాబాద్: దేశంలో రసాయనాలతో కూడిన ఆహార ఉత్పత్తుల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా




దెబ్బతింటోందని, చివరికి మామిడికాయ తినాలన్నా భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో జరిగిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో పాలు తాగి తాను మూడు రోజులు ఆసుపత్రి పాలైన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం భూమంతా కెమికల్స్‌తో నిండిపోయిందని, ఈ రోగాలకు కారణం, నివారణ రెండూ మన చేతుల్లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 2,400 కోట్లు కేటాయించిందని తెలిపారు. ప్రారంభంలో రెండు, మూడేళ్లు లాభాలు రాకపోయినా, ఆ తర్వాత సేంద్రీయ సాగు చేసే రైతులు కోటీశ్వరులు కావడం ఖాయమన్నారు. ప్రజలు కూడా ఆర్గానిక్ ఉత్పత్తుల వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. యూరియా సబ్సిడీ కోసం బడ్జెట్‌లో రూ. 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, అందులో రూ. 1.20 లక్షల కోట్లు విదేశాల నుంచి యూరియా దిగుమతికే వెచ్చించడం బాధాకరమన్నారు. రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లిస్తామని, ఆ పంటలకు మద్దతు ధర లభించేలా చూస్తామని హామీ ఇచ్చారు. విదేశీ దిగుమతులను తగ్గించి, స్వదేశీ ఉత్పత్తులను పెంచడానికే మోదీ ప్రభుత్వం 'మేక్ ఇన్ ఇండియా'ను ప్రోత్సహిస్తోందని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# మంత్రాలయంలో బిఎల్ఓ లకు శిక్షణ



మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 11:జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంత్రాలయం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బూత్ స్థాయి అధికారులకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) శిక్షణ కార్యక్రమాన్ని తహసీల్దార్ కె. రమాదేవి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, 2026 జూన్ 15 నుంచి జూలై 14 వరకు బీఎల్ఓలు తమ పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారం ఇచ్చి వివరాలు సరిచూసుకుని ఓటరు సంతకంతో సేకరించాలని సూచించారు. మరణించిన, డబుల్ ఎంట్రీ, గ్రామం వదిలివెళ్లిన వారి వివరాలను బీఎల్ఏ సమక్షంలో విచారణ చేసి తొలగింపునకు సిఫారసు చేయాలని బీఎల్ఓలను ఆదేశించారు. ఓటర్లు జాబితాలో తమ పేర్లను సరిచూసుకోవాలని ప్రజలకు సూచించారు. రాజకీయ పార్టీల నాయకులు ా×= కు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎన్నికల ఉప తహసీల్దార్ జీకే గురురాజరావు, పర్యవేక్షకులు సరస్వతమ్మ, జయరామిరెడ్డి, జనార్ధన్ రావు, అశోక్ పాల్గొన్నారు.

# మంత్రాలయానికి మంచి గుర్తింపు తీసుకురావాలి




మంత్రాలయం,శివసూర్య(ప్రతినిధి)జూన్ 11:ఇళ్ల నిర్మాణాలకు వాస్తులు చెప్తూ ప్రజల మన్ననలు పొందాలని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సూచించారు.గురువారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో మంత్రాలయానికి చెందిన ముల్లా లియఖత్ అలీ ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. లియఖత్ అలీ రాజస్థాన్‌లోని ఉదయపూర్ శ్రీ మహర్షి యూనివర్సిటీలో వాస్తు శాస్త్రంలో మాస్టర్స్ పూర్తి చేసి 2025-2026 సంవత్సరానికి పట్టా అందుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ, వాస్తు శాస్త్రంలో రాణించినందుకు లియఖత్ అలీని అభినందించారు. మంచిగా వాస్తులు చెప్తూ మంత్రాలయానికి మంచి గుర్తింపు తీసుకురావాలని, ప్రజల మన్ననలు పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. అనంతరం లియఖత్ అలీ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు.

# బాలలకు పనిముట్లు కాదు
# పలక బలపం ఇవ్వాలి ........ సిస్టర్ విద్యా







తుళ్ళూరు,శివసూర్య, జూన్ 11:తుళ్ళూరు మండలం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు 11-06-2026 గురువారం న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సందర్భంగా గుంటూరు డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్రీమతి గాయత్రి



మాట్లాడుతూ,బాల కార్మిక వ్యవస్థ సమాజ అభివృద్ధికి ఆటంకమని, ప్రతి బాలుడు విద్యను అభ్యసించే హక్కును కలిగి ఉన్నాడని పేర్కొన్నారు. బాలలను పనుల్లో నిమగ్నం చేయకుండా వారి విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.గుంటూరు డీ సీ పీ ఓ ఆఫీస్ నుండి వచ్చిన శ్రీమతి శ్రీవాణి మాట్లాడుతూ బాలల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు, సేవల గురించి వివరించారు. బాలలపై ఎటువంటి హింస, దోపిడీ జరిగినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. తరువాత చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సిస్టర్ విద్యా బాల కార్మిక నిర్మూలనలో సమాజం,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు ప్రభుత్వ శాఖల పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో తుళ్ళూరు మండలం సీడీపీఓ శ్రీమతి అనురాధ, డిప్యూటీ మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి విజయ వర్ధిని,చిన్న వీరయ్య వెలుగు సహాయ ప్రాజెక్ట్ అధికారి ,వివిధ శాఖల అధికారులు, బాలల పార్లమెంట్ సభ్యులు మరియు ఇతర పాల్గొనువారు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాధవరంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం
# ఉల్లంఘిస్తే వాహనం సీజ్, జైలుకే: ఎస్సై విజయ్ కుమార్



మంత్రాలయం, శివసూర్య (ప్రతినిధి)జూన్ 11:మంత్రాలయం మండలం మాధవరంలో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, దాని వల్ల మీ విలువైన ప్రాణాలతో పాటు ఎదుటి వారి ప్రాణాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుందని తెలిపారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి గురైతే కుటుంబమంతా వీధిన పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించి మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాంటి వారి వాహనాలను సీజ్ చేసి, కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి జైలుకు పంపుతామని వెల్లడించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ తనిఖీల్లో సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్దేశిత స్టాండ్లలోనే ఆటోలు నిలపాలి
# ఎక్కడపడితే అక్కడ ఆపితే కేసులే: ఎస్సై మల్లికార్జున



మంత్రాలయం,శివసూర్య (ప్రతినిధి), జూన్ 11:మంత్రాలయం పట్టణంలో ఆటోలు నిర్దేశించిన ఆటో స్టాండ్లలో మాత్రమే నిలపాలని ఎస్సై మల్లికార్జున ఆటో డ్రైవర్లను ఆదేశించారు. బజారులో ఆటో డ్రైవర్లతో సమావేశమై ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు.ఎక్కడపడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులను ఎక్కించుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని, ఇలా చేయడం వల్ల రోడ్డుపై వాహనాల రాకపోకలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. పుణ్యక్షేత్రమైన మంత్రాలయానికి నిత్యం వచ్చే భక్తులకు, స్థానికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు.నిబంధనలు అతిక్రమించి రోడ్డుకు అడ్డంగా ఆటోలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాంటి వారిపై కేసులు నమోదు చేసి, జరిమానా విధించడంతో పాటు వాహనాలు సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఆటో డ్రైవర్ సహకరించాలని కోరారు.

# భైనపల్లిలో గుడి బాట కార్యక్రమం
# పాల్గొన్న జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు



అలంపూర్,శివసూర్య జూన్ 11 : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మండలం పైనపల్లి గ్రామంలో నిర్వహించిన "గుడి బాట -- మనగుడి" కార్యక్రమంలో జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు ఆచార్య చక్రవర్తి చార్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించి స్వామివారి ప్రత్యేక ఆశీస్సులు పొందిన ఆచార్యులు గ్రామ ప్రజలను కలుసుకుని సనాతన ధర్మ పరిరక్షణ, ఆలయాల అభివృద్ధి, ఆధ్యాత్మిక సంప్రదాయాల పరిరక్షణ, యువతలో ధార్మిక చైతన్యం పెంపొందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే గ్రామస్తులతో ఆధ్యాత్మిక విషయాలపై చర్చించి, ఆలయాల పట్ల భక్తి, బాధ్యతాభావం కలిగి ఉండాలని సూచించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తులకు మంగళాశాసనాలు అందజేసి వారి కుటుంబాలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని శ్రీమన్నారాయణుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అర్చకులు, భక్తులు మరియు ధార్మిక సేవకులు పాల్గొన్నారు.

# బహుళ ఏకాదశి లో
# శ్రీ.శ్రీ.శ్రీ గుంటి రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు



ఐజ, శివసూర్య జూన్ 11 : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ ఆరవ వార్డు తుపత్రాల గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి గుంటిరంగనాథ స్వామికి అధిక జ్యేష్ట బహుళ ఏకాదశి నక్షత్రం సందర్భంగా గోదారంగనాథ స్వామికి పట్టణ మరియు గ్రామప్రజలందరూ భక్తిశ్రద్ధలతో కేశవ నామాలతో రామానుజాచార్యఅష్టోత్తర శతనామావళి స్మరించుకొని భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి యొక్క గోవిందం భజగోవిందం హనుమాన్ చాలీసా విష్ణు సహస్ర నామావళి అష్టోత్తరాలు పల్లకి సేవతో ఊరేగింపుగా భక్తాదులందరూ భక్తి ప్రపత్తులతో కార్యక్రమాలు నిర్వహించి భక్తులు స్వామివారికి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. అనంతరం స్వామివారికి కాయ కర్పూరాలు తీర్థప్రసాదాలను సమర్పించుకొని మొక్కులను చెల్లించుకుని అనంతరం ఆలయ అర్చకులు ఆచార్య శ్రీ వైష్ణవం చక్రవర్తి చార్యులు భక్తాదులందరికీ ఆశీర్వచనాలు మంగళా శాసనాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రాములు రమేష్ కౌన్సిలర్ మహేశ్వరివెంకన్నగౌడ్ రఘు శంకర్ పాండు అమర్ చిన్నఆంజనేయులు వీరేష్ గ్రామ ప్రజలు ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవసారి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన
# సందర్భంగా కుటుంబ సభ్యుల అర్చకుల ఘన సత్కారం



గద్వాల, శివసూర్య జూన్ 11 జోగులాంబ గద్వాల జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా వైష్ణవ సంఘం వైఖానస సభ్యులందరి ఆధ్వర్యంలో మండల డి.డి.ఎన్.ఎస్. అర్చక సంఘం ఇన్‌చార్జిలు జిల్లా అధ్యక్షులు చక్రవర్తి చార్యులను ఘనంగా శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా అర్చక సంఘం సభ్యులు మాట్లాడుతూ, అర్చకుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తూ, ప్రతి కార్యక్రమంలో అర్చకులతో మమేకమై సేవలందిస్తున్న చక్రవర్తి చార్యులు రెండవసారి అధ్యక్షులుగా ఎన్నిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు. అనంతరం సభ్యులకు స్వీట్లు పంపిణీ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల అర్చకులు, మండల ఇన్‌చార్జిలు, అర్చక సభ్యులు పాల్గొని నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# వికాస తరంగిణి.ఎస్విసి ఆధ్వర్యంలో
# సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం



ఐజ, శివసూర్య జూన్ 11 . గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ భరత్‌నగర్ కాలనీలో వికాస తరంగిణి సభ్యులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు చక్రవర్తి చార్యుల స్వగృహంలో వికాస తరంగిణి, అర్చక సంఘం మరియు హెల్పింగ్ హాండ్స్ సభ్యుల ఆధ్వర్యంలో సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం, ఆంజనేయ స్వామి దండకం పారాయణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీమహావిష్ణువు మరియు ఆంజనేయ స్వామి వారి నామస్మరణలో మునిగిపోయారు. ప్రతిరోజూ చక్రవర్తి చార్యుల స్వగృహంతో పాటు శ్రీలేఖ కిరాణం ప్రాంగణంలో కూడా ఆంజనేయ స్వామి దండకం, హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా చక్రవర్తి చార్యులు మాట్లాడుతూ, విష్ణు సహస్రనామం, హనుమాన్ చాలీసా మరియు ఆంజనేయ స్వామి దండకం పారాయణం చేయడం వల్ల మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక చైతన్యం, ధైర్యం మరియు దైవానుగ్రహం లభిస్తాయని పేర్కొన్నారు. భక్తులు నిత్యం భగవన్నామ స్మరణ చేయాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని జీవితాన్ని ధన్యంగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, అర్చక సంఘం ప్రతినిధులు, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయం భూములను కాపాడండి

పలమనేరు జూన్ 11పలమనేరు శ్రీ కాశి విశ్వేశ్వర స్వామి దేవాలయం దాతలు భూ విరాళం ఇచ్చిన భూములు అన్యాక్రాంతం దాతలు దేవాలయం దీప దూప నైవేద్యముల దేవాలయ నిర్వహణకుభూములను దాతలు విరాళంగా ఇచ్చారు . సదరు దేవాలయం భూములను అప్పటి సెంట్రల్ సిల్క్ బోర్డు వారికి అలికేషన్ గా ప్రభుత్వం వారి తరపున పట్టు పరిశ్రమ అభివృద్ధికి 493/1ఎ నందు 4.ఎకరాల 23 సెంట్లు భూమి సెంట్రల్ సిల్క్ బోర్డ్ వారికి ఇవ్వడం జరిగింది. సదరు భూమిలో కేవలం నాలుగైదు సంవత్సరాలు అక్కడ పట్టునూలు తీయడానికి కార్మికులకు తాత్కాలిక రేకు షెడ్లు చేతి చక్కాలు లతో సిల్క్ దారము తీయుటకు కార్మికులకు ఇచ్చారు. తదుపరి గుడియాత్తం రోడ్ జూనియర్ కాలేజ్ ఎదురుగా కార్మికులకు శాశ్వత గృహ వసతి పట్టు తీయడానికి చరక ఏర్పాటు చేసి జీవనోపాధి కల్పించడం జరిగింది. ప్రస్తుతం అనగా సుమారు ఎన్నో సంవత్సరములుగా దేవస్థానం నుండి పొందిన ఆ స్థలమును పట్టు పరిశ్రమ వారు వినియోగించుకోవడం లేదు. వాటిని కొంతమంది ఆక్రమించుకొని శాశ్వత గృహములు ఏర్పాటు చేసుకున్నారు, మసీదులు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎమ్మార్వో ఇన్బనాధన్ వద్దనుండి పట్టాలు పొందుటకు ప్రయత్నం చేయుచున్నారు. ఈ భూమి పూర్తిగా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి భూమి ఇతరులకు ఏ విధముగా సంక్రమించడానికి వీలు లేదు. సదరు భూమిని దేవస్థానమునకు అప్పగించవలసినదిగా స్థానిక ఎమ్మార్వో కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో పి హెచ్ పి అధ్యక్షులు సత్య ప్రకాష్, విహెచ్ పి, ప్రగాండ అధ్యక్షులు ప్రవీణ్, బిజెపి పట్టణ అధ్యక్షులు వంశీ, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శరవణ, బీజేవైఎం నాయకులు శక్తి ప్రసాద్, తవడపల్లి బాలాజీ, రాజేంద్రప్రసాద్ స్వామి, కుమార్ స్వామి, వీరితోపాటు విశ్వహిందూ పరిషత్ సభ్యులు భారతీయ జనతా పార్టీ సభ్యులు పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఐ చెన్నకేశవులుకు ఘన సత్కారించిన
# పాత్రికేయులు, ప్రజాసంఘాల నాయకులు.

చిలకలూరిపేట జూన్ 11: అర్బన్ పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చెన్నకేశవులు సుమారు రెండు సంవత్సరాలు ఫ్రెండ్లీ పోలీస్ నిదర్శనంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా రేపల్లె నగరం పోలీస్ స్టేషన్ కు బదిలీ అయి అక్కడ బాధ్యతలు చేపట్టి న సందర్భంగా చిలకలూరిపేటలో తన నివాసంలో పలువురు ప్రజా సంఘాల నాయకులు, పాత్రికేయులు కలిసి దుశ్శాలువాతో సత్కరించి చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్, రాష్ట్ర బీసీ నాయకులు కొండ్రముట్ల నాగేశ్వరరావు, చేతన్ న్యూస్ ఛానల్ అధినేత చేన్న కేశవుల రాంబాబు, తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుర్లపాటి వెంకట నగేష్, సహాయ కార్యదర్శి బి. రాంబాబు నాయక్, అనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ప్రక్రియను
## పారదర్శకంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఐఏఎస్

పలమనేరు జూన్ 11 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సార్ ) కార్యక్రమాన్ని పూర్తిగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.కుప్పంలోని ఎం.ఎం. మహల్‌లో బూత్ లెవల్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... 2025 ఓటర్ల జాబితాను 2002 జాబితాతో మ్యాపింగ్ చేసి, వలస వచ్చినవారు తాత్కాలిక నివాసితులు మృతి చెందినవారు, డూప్లికేట్ ఓట్లను గుర్తించి తగిన ఆధారాలతో నివేదికలు సమర్పించాలని సూచించారు.జూన్ 15 నుంచి జూలై 15 వరకు జరిగే డోర్ టు డోర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి ఓటర్ల వివరాలను ధృవీకరించి సంతకాలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ మోహన్ కుమార్, ఆర్డీవో భవాని తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఏ ఐ ఎం ఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ పై అవగాహన

పలమనేరు జూన్ 11 :పలమనేరు రూరల్ మండలంలోని మండిపేట రైతు సేవ కేంద్రం పరిధిలోని రైతులకు ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ పై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సంధ్య మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ ఏపీ ఐఎంఎస్ యాప్ ద్వారా నమోదు చేసుకొని తద్వారా ఎరువులను పొందాలని సూచించారు. పిఎం కిసాన్ నగదు జమకాని రైతులు తక్షణమే ఫార్మర్ రిజిస్టర్ చేసుకోవాలని కోరడమైనది. అలాగే ఏపీఐఎంఎస్ నమోదు కార్యక్రమము మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాలలో చేపట్టడమైనది కావున తక్షణమే రైతులు తమ రైతు సేవా కేంద్రం సిబ్బంది వద్దకు ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ లింక్ అయిన మొబైల్ ఫోన్, వెళ్లి తమ భూమి వివరాలను పంటల వివరాలను చెక్ చేసుకోగలరని ఆప్ డౌన్లోడ్ చేసుకోగలరని కోరడమైనదన్నారు.

# అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు తక్షణమే అటవీశాఖ
# అనుమతులు మంజూరు చేయాలి: జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావుపేట, జూన్ 11 : పల్నాడు జిల్లాలోని అటవీ ప్రాంత సరిహద్దుల్లో ఉన్న ప్రజల నివాసాలకు, గిరిజన తండాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం అటవీశాఖ అనుమతులను నిబంధనల ప్రకారం తక్షణమే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సంజనా సింహ, జిల్లా అటవీ శాఖ అధికారిణి కృష్ణప్రియలతో కలిసి కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో ప్రజలు నివాసముండే ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులు, తాగునీటి పైప్‌లైన్లు, విద్యుత్ లైన్ల ఏర్పాటుతో పాటు ప్రముఖ దేవాలయాల చుట్టూ ఉండే ప్రధాన మార్గాల భూములకు సంబంధించిన అనుమతుల ప్రక్రియను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అటవీ చట్టాల నిబంధనలకు లోబడి, ప్రజావసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించాలన్నారు.?ముఖ్యంగా కోటప్పకొండ దేవస్థాన అభివృద్ధి పనులు, గిరిజన ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, విద్యుద్దీకరణ వంటి అత్యవసర ప్రాజెక్టులకు సంబంధించిన క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అత్యవసరమైన మౌలిక వసతుల పనులకు అటవీశాఖ అనుమతులు సకాలంలో లభించేలా క్షేత్రస్థాయిలో అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో ముందుకు సాగాలని, ఎక్కడా పనులు నిలిచిపోకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.?

శివసూర్య
SHIVA SURYA TELUGU DAILY
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక



# హిల్ రిడ్జ్ విల్లాస్‌లో భారీ చోరీ కేసు ఛేదన

7.8 కిలోల బంగారం, 1.3 కిలోల వెండి స్వాధీనం..ముగ్గురు నిందితుల అరెస్ట్

-హై ప్రొఫైల్ విల్లలానే లక్ష్యంగా చోరీలు






సైబరాబాద్, జూన్ 11 (ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి లోని హిల్ రిడ్జ్ విల్లాస్‌లో జరిగిన భారీ చోరీ కేసును సైబరాబాద్ పోలీసులు వేగంగా ఛేదించారు. ఇంటి యజమానులు లేని సమయంలో నేపాల్‌కు చెందిన కమల్ షాహీ, విమ్లా షాహీ అలియాస్ బిమలా షాహీ, కల్పనా షాహీలు చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. జూన్ 6న విల్లాలో చోరీ జరగగా, తొలుత చిన్న విగ్రహానికి ఉన్న బంగారు గొలుసు కనిపించకపోవడంతో ఫిర్యాదు నమోదైంది. అనంతరం లాకర్‌ను పరిశీలించగా సుమారు 7 నుంచి 8 కిలోల బంగారు ఆభరణాలు, 1.5 కిలోల వెండి ఆభరణాలు మాయమైనట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. దీంతో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ ఆదేశాల మేరకు ఎస్ఓటీ, క్రైమ్ టీమ్స్, స్థానిక పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలకు ఆరు ప్రత్యేక బృందాలను పంపించారు. జూన్ 9న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రాంపూర్ జిల్లా బిలాస్‌పూర్ రోడ్డులో గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్ పి.నరేష్ బృందం, స్థానిక పోలీసుల సహకారంతో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసింది. వారి వద్ద నుంచి సుమారు 7 కిలోల 837 గ్రాముల బంగారం, 1361 గ్రాముల వెండి వస్తువులు, రూ.33,170 నగదు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల దర్యాప్తులో నేపాల్‌కు చెందిన సురేష్ అలియాస్ సూరజ్, కరణ్ బిశ్వకర్మ సహకారంతో ఖరీదైన విల్లాలలో గృహ సేవకులను నియమించి, కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయాలపై సమాచారం సేకరించి చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. ఈ కేసులో కూడా అదే తరహా పద్ధతిని అనుసరించినట్లు నిందితులు అంగీకరించారు. కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన పోలీసు అధికారులు, సిబ్బందిని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం.రమేష్ అభినందిస్తూ నగదు బహుమతులు ప్రకటించారు. కేసు దర్యాప్తు శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్, అదనపు డీసీపీ ఎన్.ఉదయ్ రెడ్డి, ఏసీపీ కలింగరావు, గచ్చిబౌలి పోలీసు అధికారుల పర్యవేక్షణలో సాగింది.

# మిడ్జిల్‌లో కరువు నివారణపై ఇక్రిసాట్ శాస్త్రవేత్తల సమీక్ష



మిడ్జిల్ జూన్ 11:మండలంలో నెలకొన్న ప్రస్తుత వర్షాభావ పరిస్థితులు, వాటి ప్రభావం వ్యవసాయ రంగంపై ఎలా ఉందన్న అంశాలపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఇక్రిసాట్ శాస్త్రవేత్తల బృందం సమీక్ష సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఇక్రిసాట్ శాస్త్రవేత్త డాక్టర్ హరికిషన్ మాట్లాడుతూమండలంలోని కరువు పరిస్థితులు, రైతులకు చేపట్టాల్సిన ఉపశమన చర్యలు, నీటి సంరక్షణ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే మిడ్జిల్ మండలం 'డ్రాట్ మిటిగేషన్' కార్యక్రమానికి ఎంపికైనట్లు తెలిపారు.సమావేశంలో ఇక్రిసాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ గజానన్, డాక్టర్ రాకేష్, డాక్టర్ సౌరవ్, డాక్టర్ శ్యామ్, డాక్టర్ సుధీని పాల్గొని కరువు పరిస్థితులనుసమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అనుసరించాల్సినశాస్త్రీయ విధానాలు, పంటల నిర్వహణ, సహజ వనరుల సంరక్షణ, రైతుల ఆదాయ భద్రతకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేష్ తహసీల్దార్ రాఘవేందర్ రెడ్డి , ఎంపీడీవోగీతాంజలి , జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, వివిధ శాఖల అధికారులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల ప్రారంభానికి సన్నాహక సమావేశం



మిడ్జిల్ జూన్ 11:ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాలలలో చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై గురువారం మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి సరస్వతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పాఠశాలల పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య భద్రత, మధ్యాహ్న భోజనం తయారీ మరియు వడ్డనలో పాటించాల్సిన జాగ్రత్తలపైప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులకు అవగాహన కల్పించారు.పాఠశాలలు ప్రారంభమైన తొలి రోజు నుంచే విద్యార్థులకు పరిశుభ్రమైనవాతావరణంలో విద్య అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలనిసూచించారు మధ్యాహ్న భోజనంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.

# దుబ్బాకలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం -- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి ఘన స్వాగతం



దుబ్బాక జూన్ 11:దుబ్బాక నియోజకవర్గంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మంత్రిని పూలమాలలతో సన్మానించి ఆత్మీయంగా ఆహ్వానించారు.అనంతరం నిర్వహించిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఈ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ అధికారులతో క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశం. .

**నేర నియంత్రణలో నిర్లక్ష్యానికి తావులేదు . జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్.**




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 11. .జిల్లాలో నమోదవుతున్న వివిధ నేరాలపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తూ, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన క్రైమ్ రివ్యూ సమావేశానికి డీఎస్పీలు, సీఐలు,ఎస్ఐలు , వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నమోదైన గ్రేవ్ కేసుల



దర్యాప్తును వేగవంతం చేసి, ప్రతి కేసులో నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయాలని సూచించారు.దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడంతో పాటు, జరిగిన ప్రతి దొంగతనం కేసులో ప్రాపర్టీ డిటెక్షన్ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.దొంగతనాల నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నేర ప్రబల ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, రాత్రి పహారా విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాలు, కాలనీలు, వ్యాపార సముదాయాలు, ప్రధాన కూడళ్లలో అధిక సంఖ్యలో సీసీ కెమెరాల ఏర్పాటు జరిగేలా ప్రజాప్రతినిధులు, కాలనీ సంఘాలు , వ్యాపార వర్గాల సహకారం తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు నేరస్తులను గుర్తించడంలో, కేసుల ఛేదనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.పోలీస్ అధికారులు ప్రతి కేసులో "క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్" పాటించాలని, శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక సాక్ష్యాలు, సీసీటీవీ ఫుటేజీలు, డిజిటల్ డేటా సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యం, ఆలస్యం లేకుండా చట్టపరమైన నిబంధనల ప్రకారం సమయానికి చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు.కోర్టు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి కేసుకు సంబంధించి సీసీ నంబర్లు తీసుకోవాలని సూచించారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ డేటాను తప్పనిసరిగా నవీకరించాలని, మాన్యువల్ రికార్డులు మరియు సీసీటీఎన్ఎస్ నమోదుల మధ్య ఉన్న వ్యత్యాసాలను వెంటనే సరిచేయాలని తెలిపారు. డేటా నమోదు విషయంలో నిర్లక్ష్యానికి తావులేదని హెచ్చరించారు. దీనివల్ల కోర్టులపై భారం తగ్గడంతో పాటు ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని పేర్కొన్నారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని లేదా ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ ద్వారా సమాచారాన్ని అందించాలని ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.మహిళల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీ షీటర్ల పర్యవేక్షణ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, గంజాయి , మాదక ద్రవ్యాల నియంత్రణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# భూ సమస్యలు, రెవెన్యూ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

బల్క్ భూములు, సాదా బైనామా, ప్రజావాణి అర్జీలపై రెవెన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్ష

విద్యాసంవత్సరం ప్రారంభమైనందున 'మీసేవ' సర్టిఫికేట్ల జారీలో జాప్యం వద్దు



భూపాలపల్లి :భూపాలపల్లి జిల్లాలో బల్క్ భూములు, సాదా బైనామా మరియు రెవెన్యూ సదస్సుల ద్వారా అందిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి, వాటి పరిష్కారానికి రెవెన్యూ అధికారులు వేగంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో బల్క్ భూ సమస్యలు, సాదా బైనామా దరఖాస్తులు, ప్రజావాణి వినతులు, మీసేవ కేంద్రాల ద్వారా సర్టిఫికేట్ల జారీ తదితర అంశాలపై జిల్లా రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ భూ సమస్యలు, ప్రజల నుంచి వచ్చిన వినతులపై కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆయన అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

**కలెక్టర్ ఆదేశాల ముఖ్యాంశాలు:**

బల్క్ భూముల సర్వే వేగవంతం ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు బల్క్ భూముల సర్వే జరుగుతోందని, అధికారులు ఈ సర్వేలో వేగం పెంచి త్వరితగతిన నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల త్వరిత పరిష్కారంసాదా బైనామా, రెవెన్యూ సదస్సులు మరియు ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా వ్యవహరించాలి. సర్టిఫికేట్ల జారీలో జాప్యం వద్దుప్రస్తుతం విద్యాసంస్థలు ప్రారంభమవుతున్న తరుణంలో విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ, నివాస తదితర సర్టిఫికేట్లను మీసేవ కేంద్రాల ద్వారా ఎలాంటి ఆలస్యం లేకుండా సత్వరమే జారీ చేయాలని ఆదేశించారు.

**శాఖల మధ్య సమన్వయం:**

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో వివిధ విభాగాల మధ్య సమన్వయాన్ని పెంచుకుని పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీఆర్ఓ వసంతకుమారి, భూపాలపల్లి, కాటారం డివిజన్ల ఆర్డీఓలు హరికృష్ణ, రవీందర్ మరియు జిల్లాలోని అన్ని మండలాల తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మేయర్ లక్ష్యాలకు అనుగుణంగా నగరాభివృద్ధి, ప్రజా సేవలను మరింత మెరుగుపరచాలి.

పారిశుద్ధ్యం, త్రాగునీరు, పన్ను వసూళ్లు, వర్షాకాల సన్నద్ధతపై కమిషనర్ సమీక్ష




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. జూన్ 11.నల్లగొండ నగరాన్ని పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రజలకు నాణ్యమైన పౌర సేవలు అందించాలనే నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి లక్ష్యాలు, సూచనలకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర ఆదేశించారు.నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన శాఖల వారీ సమీక్ష సమావేశంలో కమిషనర్ వివిధ అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పారిశుధ్యం, త్రాగునీటి సరఫరా, అభివృద్ధి పనులు, ఆస్తి పన్ను వసూళ్లు, ట్రేడ్ లైసెన్సులు, టౌన్ ప్లానింగ్, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, వర్షాకాల సన్నద్ధత తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి నగర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే సంకల్పంతో పనిచేస్తున్నారని, ఆ లక్ష్యాల సాధనకు అధికారులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రతి శాఖ పనితీరులో కనిపిస్తున్న లోటుపాట్లను సరిదిద్దుకొని నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.నగర పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిషనర్ పేర్కొన్నారు. ఇంటింటికీ చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, గృహ ప్రమాదకర వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలను విడివిడిగా సేకరించే 4-వే సెగ్రిగేషన్ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పారిశుధ్య సిబ్బంది ఆయిల్ బాల్స్ సిద్ధంగా ఉంచాలని, క్రమం తప్పకుండా ఫాగింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.నగరంలోని అన్ని కాలనీలు, డివిజన్లలో షెడ్యూల్ ప్రకారం రోజు విడిచి రోజు త్రాగునీటి సరఫరా జరిగేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మోటార్లు, పైపులైన్లు, లీకేజీలు తదితర సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఇటీవల జరిగిన బదిలీల కారణంగా కొంత మేర జాప్యం జరిగిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులను గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. భవన అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లు , ఇతర దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని సూచించారు.ఆస్తి పన్ను వసూళ్లను మరింత పెంచేందుకు ప్రతి డివిజన్‌లో అన్-అసెస్డ్ మరియు అండర్-అసెస్డ్ ఆస్తులను గుర్తించి వాటిని పన్ను పరిధిలోకి తీసుకురావాలని వార్డ్ అధికారులకు సూచించారు. కొత్త ఇంటి నెంబర్లు కేటాయించడం, అదనపు అంతస్తులను నమోదు చేయడం ద్వారా ఆదాయ వనరులను పెంచాలని ఆదేశించారు. ట్రేడ్ లైసెన్సుల జారీ , రెన్యూవల్ ప్రక్రియను వేగవంతం చేయాలని, లైసెన్సులు లేని వ్యాపార సంస్థలను గుర్తించి చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్డ్ అధికారులు ఫీల్డ్ స్థాయిలో తనిఖీలు నిర్వహించి అక్రమ నిర్మాణాల వివరాలను టౌన్ ప్లానింగ్ విభాగానికి అందించాలని ఆదేశించారు.రాబోయే మాన్సూన్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని నగరంలోని శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. ప్రజల ప్రాణాలకు ప్రమాదం కలిగించే భవనాల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా సెల్లార్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్యానెల్లు, డీజీ సెట్లు, ఇతర విద్యుత్ పరికరాలను పరిశీలించి, వర్షపు నీరు చేరే ప్రమాదం ఉన్న ప్రాంతాల నుండి సురక్షిత ప్రాంతాలకు తరలించేలా సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, నీరు నిలిచే ప్రాంతాలు, ప్రధాన నాలాలు, డ్రైన్లను ముందస్తుగా గుర్తించి డీసిల్టింగ్ పనులు పూర్తి చేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నగరాభివృద్ధి, ప్రజారోగ్యం, పారిశుధ్యం మరియు పౌర సేవల మెరుగుదలలో వార్డ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న కమిషనర్, వారంతా క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. అశోక్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు వి. దిలీప్, టి. ప్రవీణ్, టౌన్ ప్లానింగ్ అధికారి జె. సుకన్య, శానిటరీ సూపర్వైజర్ జి. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, వార్డ్ అధికారులు, శానిటేషన్ జవాన్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రం నిధులు ఇవ్వకపోతే రాష్ట్రంలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు

కేంద్రం నిధులతోనే అభివృద్ధి  ఎంపీ.డీకే అరుణ



నారాయణపేట జూన్ 11:కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని పాలమూరు ఎంపి.డి కే అరుణ అన్నారు.మక్తల్ నియోజక వర్గంలో గురువారం ఆమె వివిధ అభివృద్ధి పనులను ప్రారంబించారు.ఈ సందర్బంగా మక్తల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు గ్రామ పంచాయతీల భవ నాలు, అంగన్వాడీ భవనా లు, మహిళా సంఘాల భవనాలు, సీసీ రోడ్లు, ఉపాధి హామీ లో 60శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తున్నదన్నారు.అన్ని అభివృద్ధి పనులలో కేంద్రం నిధులు ఉన్నాయ న్నారు.కృష్ణా మండలానికి రైల్వే స్టాప్ ఏర్పాటు చేయించింది కేంద్ర ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.అమృత్ పథకం లో డ్రైనే జీలు, త్రాగునీరు, చెరువుల పునరుద్ధరణ చేస్తుంది కేంద్ర ప్రభుత్వమే నన్నారు.భూ సేకరణ కాకపోవడం ద్వారానే రైల్వే ప్రాజెక్టుల ఆలస్యం జరుగుతుం దన్నారు.మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులు పోరాటాలు చేసి సాధించుకున్నానన్నారు.పదేళ్లు పాలించిన బి ఆర్ ఎస్, రెండేళ్లలో కాంగ్రెస్ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయలేదనీ విమర్శిం చారు.రేవంత్ రెడ్డి మాటలు నీటిమీద రాతలే.ఆర్ అండ్ ఆర్  పనులు అనేక ప్రాజెక్టుల కింద పెండింగ్ లో ఉన్నాయన్నారుకేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారనీ విమర్శించారు.ఆరు గ్యారంటీలు అన్నారు.. హామీలు చేసినవి ఎన్ని,ఒక్కో మహిళలకు 75 వేల బకాయిలు పడిందన్నారు.పెన్షన్ల పెంపు,కొత్త పెన్షన్ లు లేవు అన్నారు.ఈ ప్రభుత్వంప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత కాంగ్రెస్ మూటగట్టు కుందన్నారు.కళ్యాణ లక్ష్మీ తులం బంగారం, నిరుద్యో గులకు ఉద్యోగాలు ఏది ఇవ్వలేదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చేసిన అప్పులు,అభివృద్ధి ఎంతో ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు. పాలమూ రు రంగారెడ్డి ప్రాజెక్ట్ జాతీయ హోదా అని మాట్లాడుతున్నారుజూరాల నుంచి నార్లపూర్ కు అప్రోచ్ మార్చారనారు.మొదట రూపొందించిన ప్రాజెక్ట్ కానే కాదన్నారు.జూరాల నుంచి నీళు ల్లు తీసుకొని మహబూబ్ నగర్ పార్లమెంట్ తో పాటు రంగారెడ్డి జిల్లాకు నీళ్ళు ఇవ్వవచ్చు కదా.అన్నారు.పెండింగ్ ప్రాజెక్టులు ఎక్కడి గొంగళి అక్కడే ఉందన్నారు. రెండున్నర ఏళ్ళు అయిపోయింది ఇంకా ఎప్పుడూ చేస్తారు అనే ఆవేదన ప్రజల్లో ఉందన్నారు.పది వేల కోట్లు పెడితే మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలో మెజారిటీ గ్రామాల కు రోడ్లు వస్తాయనీసీఎం గా ఉండి కనీసం అది కూడా చేయలేరా అని ప్రశ్నించారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే .రతంగ్ పాండురెడ్డి,పగుడాకుల శ్రీనివాసులు ,జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాంరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.


# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



ఎంపీ డి కే అరుణ

నారాయణపేట జూన్ 11:మాగనూరు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తానని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు.గురువారం మక్తల్ నియోజక వర్గం పర్యటనలో భాగంగా మాగనూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్,సభ్యులు ఎంపీకి సాదర స్వాగతం పలికారు.ఈ సందర్బంగా  శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కృష్ణ దేవరాయల కాలంలో నిర్మించబడింది.నిత్య పూజలు,ప్రతి ఏటా బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతాయనీ, బ్రహ్మోత్సవాలకు కర్ణాటక, మహారాష్ట్ర,తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుంచి భక్తులు తరలివస్తా రనీ .అయితే ఆలయ అభి వృద్ధికి నిధులు లేక భక్తులకు పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించలేక పోతున్నామనీ విన్నవించారు. ఆలయంలో కల్యాణ మండపం నిర్మాణం, పురా తన కోనేరు అభివృద్ధి, కాటేజీలు నిర్మాణానికి ఎంపి  నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి సహ కరించాలని కోరారు.అందుకు ఎంపీ అరుణ స్పందిస్తూ నూతన కల్యాణ మండపం కోసం కృషి చేస్తానని హామీని చ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అత్యాచార యత్నం కేసులో నిందితుడికి జైలు శిక్ష -- రూ.7 వేల జరిమానా విధించిన కోర్టు



సిద్దిపేట జిల్లా ప్రతినిధిజూన్ 11:వివాహితపై అత్యాచార యత్నానికి పాల్పడిన కేసులో నిందితుడికి కఠిన కారాగార జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ సిద్దిపేట ఒకటవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు తీర్పు వెలువరించింది.పోలీసుల కథనం ప్రకారం, 2020 అక్టోబర్ 9న చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన ఓ వివాహిత ఇంట్లోకి అదే గ్రామానికి చెందిన మెదుధుల బాలరాజు (40) అక్రమంగా చొరబడి ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. అనంతరం బాధితురాలు చిన్నకోడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ ఎస్. సాయికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కేసుపై పూర్తి స్థాయి విచారణ చేపట్టిన అనంతరం నేరం రుజువు కావడంతో సిద్దిపేట ఒకటవ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వై. జయప్రసాద్ గురువారం తీర్పు వెల్లడించారు. నిందితుడు మెదుధుల బాలరాజుకు ఐపీసీ సెక్షన్ 354(ఆ)(అ)(అఅ) కింద ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా, ఐపీసీ సెక్షన్ 451 కింద ఆరు నెలల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2,000 జరిమానా విధించారు.ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. ఆత్మారాములు సమర్థవంతంగా వాదనలు వినిపించి సాక్ష్యాధారాలను కోర్టు ముందుంచారు. కేసును దర్యాప్తు చేసిన అప్పటి ఎస్ఐ సాయికుమార్, ప్రస్తుత చిన్నకోడూరు ఎస్ఐ డి. చంద్రమోహన్, సీఐ సిహెచ్. విద్యాసాగర్, కోర్టు కానిస్టేబుల్ ఎస్. రవి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ డి. శ్రీనివాస్ రెడ్డిలను పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి నెలరోజుల జైలు శిక్ష

సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూన్ 11 సుల్తానాబాద్ పట్టణం మార్కండేయ కాలనీకి చెందిన సల్ల కుమార్ అనే వ్యక్తి తరచుగా  డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడటంతో సుల్తానాబాద్ ఎస్సై చంద్రకుమార్  ఆ వ్యక్తిని గుర్తించి ఈరోజు కోర్టు నందు హాజరుపరచగా మెజిస్ట్రేట్ దుర్గం గణేష్  నిందితునికి నెల రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది.ఈ సందర్భంగా  సీఐ రంజిత్ రావు మాట్లాడుతూ ఈ విధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేయటం వల్ల ప్రజల ప్రాణాలకు నష్టం జరగడంతో పాటు, బాధితుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. కావున ఎవరు కూడా తాగి వాహనాలు నడపవద్దు అని అలా నడిపినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు  తీసుకుంటామని హెచ్చరించారు. శిక్ష పడటంలో ప్రముఖ పాత్ర పోషించిన కానిస్టేబుళ్లు రేణుక, దేవరాజులను సిఐ రంజిత్ రావు అభినందించారు.

# గంజాయి సరఫరాపై ఉక్కుపాదం. ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎస్సై శ్రీనివాస్ యాదవ్



మిడ్జిల్ జూన్ 11జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, సరఫరాను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మిడ్జిల్, బోయిన్‌పల్లి, వడ్యాల ప్రాంతాల్లో నార్కోటిక్ బృందంతో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలకు మిడ్జిల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ నాయకత్వం వహించగా, పోలీసు సిబ్బంది మరియు నార్కోటిక్ బృందం సభ్యులు పాల్గొన్నారు.తనిఖీల సందర్భంగా ప్రధాన రహదారులు, గ్రామాల ప్రవేశ మార్గాలు, అనుమానాస్పద ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అనుమానాస్పద వ్యక్తులను విచారించడంతో పాటు ద్విచక్ర వాహనాలు, కార్లు, ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం సేకరించడంతో పాటు, నేర కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడటం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. గంజాయి విక్రయాలు, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పేర్కొన్నారు.ప్రజల సహకారంతో గంజాయి నిర్మూలనకు మరింత సమర్థవంతంగా చర్యలు తీసుకుంటామని, మత్తు పదార్థాల అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు మత్తు పదార్థాల నియంత్రణ కోసం ఇలాంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై శ్రీనివాస్ యాదవ్  తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు



ఖమ్మం:ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యంరాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార డ పౌరసంబంధాల శాఖ మంత్రి  పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు  రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార డ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు తెలిపారు.ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి గారు సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్డ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్  కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను  సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి గారు స్పష్టం చేశారు.మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు,11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.  రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు.  తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా  రూపొందించిందని మంత్రి గారు విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులు మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు.స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో ఇప్పటికే సమీకృత భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి గారు  తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని  చెప్పారు.ఇప్పటికే గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ లలో భవనాలకు శంకుస్థాపన చేసుకొని పనులు కూడా ప్రారంభించుకున్నామని తెలిపారు.  జిల్లా నియోజక వర్గ కేంద్రాలల్లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సంబంధించి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సంఖ్యకు అనుగుణంగా భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. రెండు డిఐజి, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్, 52 సబ్ రిజిస్ట్రార్  కార్యాలయాలను నాలుగు వేల చదరపు అడుగుల నుంచి పది వేల చదరపు అడుగులు ఉండేలా ఒకే నమూనాలో నిర్మించాబోతున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కోసం అవసరమైన స్థలాలను గుర్తించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుందని త్వరలోనే క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించబోతున్నామని వెల్లడించారు.

# ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేక రణ, పునరావాస పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

కె. శివకుమార్ నాయుడు



నారాయణపేట జూన్ 11:నారాయణపేట జిల్లాకు సంబంధించిన వివిధ ఇరిగే షన్ ప్రాజెక్టుల భూసేకరణ, పునరావాసం, పెండింగ్ అంశాలపై గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్  ప్రియాంక, పునరావాసం, భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధ్యక్షతన భూసేకరణ, ఇరిగేషన్, సర్వే ,భూ రికార్డుల శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో భీమా ప్రాజె క్టుకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణ పనుల ను తక్షణమే పూర్తి చేసి, సంబంధిత భూములను ఇరిగేషన్ శాఖకు అప్పగించే లా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల పరిధిలో భూసేక రణకు అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రభుత్వా నికి వెంటనే ప్రతిపాదనలు పంపాలని సంబంధిత చీఫ్ ఇంజనీర్‌కు కమిషనర్ సూచించారు. భూసేకరణ ప్రక్రియలో నిధుల కొరత కారణంగా ఎటువంటి జాప్యం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అదేవిధంగామక్తల్--నారాయణపేట--కోడంగల్ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, ఇరిగేషన్ శాఖ పరిధిలో ఇంకా ఏవైనా పెండింగ్ రిక్విజిషన్లు ఉన్నట్లయితే వాటిని వెంటనే భూసేకరణ అధికారులకు అందజేసి తదుపరి చర్యలు చేపట్టేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.జూరాల ప్రాజెక్టు పరిధిలోని అనుగొండ, అంకెన్‌పల్లి మరియు దాదన్‌పల్లి పునరావాస కేంద్రాలకు సంబంధించిన భూసేకరణ మరియు అభివృద్ధి పనుల పురోగతిని కూడా సమీక్షించారు. పునరావాస కేంద్రాలలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్వాసిత కుటుంబాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయా లను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ కె. శివకుమార్ నాయుడు మాట్లాడుతూ, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో అమలవుతు న్న ఇరిగేషన్ ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల ప్రాజెక్టులుగా గుర్తించిందన్నారు. రైతులకు సాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, అందువల్ల పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయా లని అధికారులను ఆదేశించారు.అలాగే పునరావాస కేంద్రాలలో రహదారులు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, డ్రైనేజీ తదితర అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి, నిర్వాసిత కుటుంబాలకు మెరుగైన జీవన వాతావరణం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచిం చారు.జిల్లా కలెక్టర్ సి . హెచ్.ప్రియాంక మాట్లాడు తూ, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా భూసేకరణ, పునరావాస పనులను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు ప్రాజెక్టు ప్రభావిత కుటుంబా లకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయా లని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్  శ్రీను  గ, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్, భీమా ప్రాజెక్టు సూపరింటెం డింగ్ ఇంజనీర్ శ్రీధర్, కోయిల్‌సాగర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రతాప్ సింగ్, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎల్. రాజేందర్ గౌడ్, ఆర్డీవో రమేష్, సహాయ సంచాలకులతో పాటు ఇరిగేషన్, భూసేకరణ, సర్వే శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా స్పెషల్ స్టోరీ...!

అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి -- నిర్మల్ రాజకీయాల్లో ఒక ప్రత్యేక నాయకుడు

నిర్మల్ జిల్లా ప్రతినిధి :తెలంగాణ రాజకీయాల్లో నిర్మల్ జిల్లాకు చెందిన అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేరు ప్రత్యేకంగా వినిపిస్తుంది. రైతు కుటుంబంలో జన్మించిన ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.కాం, ఎల్.ఎల్.బి. చదివి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు.ప్రజాసేవ పట్ల ఆసక్తితో స్థానిక స్థాయి నాయకత్వం నుంచి మొదట జిల్లా పరిషత్ చైర్మన్ గా ఎదిగి, ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి వంటి కీలక పదవులు చేపట్టారు.1991లో ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికై జాతీయ రాజకీయాల్లో గుర్తింపు పొందారు.అనంతరం నిర్మల్ ప్రాంత ప్రజలతో బలమైన అనుబంధాన్ని కొనసాగిస్తూ పలుమార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కూడా నిర్మల్ నియోజకవర్గంలో ప్రభావవంతమైన నాయకుడిగా కొనసాగారు. తెలంగాణ రాష్ట్రంలో న్యాయశాఖ, దేవాదాయ శాఖ, అటవీ మరియు పర్యావరణ శాఖల మంత్రిగా పనిచేసిన ఆయన ఆలయాల అభివృద్ధి, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై దృష్టి పెట్టారు. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖకు తొలి మంత్రిగా కూడా సేవలందించారు. నిర్మల్ జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే కాకుండా తన వద్దకు ఎవరు వచ్చిన వారిని ప్రేమగా ఆప్యాయంగా పలకరించి వారి యొక్క సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారం చూపించిన నాయకుడు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకాంత్ రెడ్డితెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర సమితి నూతన జిల్లాలను ఏర్పాటు చేసే సమయంలో కూడా నిర్మల్ జిల్లా చేయాలని పట్టుదలతో అప్పటి ముఖ్యమంత్రిని ఒప్పించి నిర్మాణం జిల్లాలు చేసిన ఘనత మాజీ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్ రెడ్డికిఅధికార పార్టీలో ఉంటూనే తెలంగాణ కోసం కూడా నిర్మల్ లో ఉద్యమంలో పాల్గొన్న నేత మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిగత అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడనికి కారణాలు...!ముఖ్యంగా వారి అనుచరులు ఐ1 పట్టాలు, చెరువు కబ్జాలు, విచ్చల విడి ఆగడలు, ఇంకా ఇతరత కారణాలు...!అనుచరులు ఇలాంటి పనులు చేయడం వల్లే పెద్ద మచ్చ వచ్చింది ఇంద్రకరణ్ రెడ్డి గారికి...!నిర్మల్ నియోజకవర్గంలో వారు దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అనేక దేవాలయాల అభివృద్ధి మరియు నూతన దేవాలయాల నిర్మాణానికి కూడా కోట్ల రూపాయల తీసుకొొచ్చిన ఘనత మాజీ మంత్రి అల్లోల ఇంద్రకాంత్ రెడ్డి దే దేవాలయలు చాలా అద్భుతంగా తీర్చిదిద్దిన వ్యక్తి కేవలం ఇంద్రకరణ్ రెడ్డి మాత్రమే...!బాసరలోని పుష్కర ఘాట్లు సోన్ గోదావరి తీరంలోని పుష్కర ఘాట్లు అదేవిధంగా లక్ష్మణ చందా మండల్ మామడ మండల్ గోదావరి తీర ప్రాంతంలో ఉన్న ఇప్పుడు చూస్తున్న పుష్కర ఘాట్లని కూడా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి హయాంలోని అభివృద్ధి చెందినదివచ్చే రాజకీయం 2028 లో ఇంద్రకరణ్ రెడ్డి గారి పాత్ర ఏంటో చూద్దాం...!



# ప్రపంచ 5జీ అగ్రగామిగా భారత్

కొద్దిరోజుల్లో 2025వ సంవత్సరం ముగుస్తున్న వేళ, టెలికమ్యూనికేషన్ రంగంలో భారత్ ప్రపంచ దిగ్గజంగా తన స్థానాన్ని పటిష్టం చేసుకుంది. చరిత్రలోనే అత్యంత వేగవంతమైన మౌలిక సదుపాయాల కల్పనతో దేశంలో 5జీ వినియోగదారుల సంఖ్య 40 కోట్లకు (400 మిలియన్లు) చేరుకుంది. ఇది భారతదేశ మొత్తం మొబైల్ కస్టమర్ల సంఖ్యలో దాదాపు 32 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తోంది. ఫలితంగా ప్రపంచ డిజిటల్ వృద్ధికి భారత్ ప్రధాన ఇంజిన్‌గా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా 5జీ విస్తరిస్తున్నప్పటికీ, భారతదేశ వృద్ధి పథం సాటిలేనిదిగా ఉంది. 2025 చివరి నాటికి, ప్రపంచవ్యాప్తంగా 5జీ కస్టమర్ల సంఖ్య సుమారు 290 కోట్లకు చేరుకుంటుందని అంచనా. ఇది ప్రపంచవ్యాప్త మొబైల్ కస్టమర్ల సంఖ్య మూడింట ఒక వంతు. 110 కోట్లకు పైగా వినియోగదారులతో చైనా అగ్రస్థానంలో కొనసాగుతున్నప్పటికీ, భారత్ రికార్డు వేగంతో ఆ వ్యత్యాసాన్ని తగ్గిస్తోంది. జులై 2025 నాటికి 36.5 కోట్ల వినియోగదారులను చేరుకున్న భారతీయ మార్కెట్, 2030 నాటికి 100 కోట్లకు, 2031 నాటికి 110 కోట్లకు చేరుకుంటుందని అంచనా.

### ముందంజలో జియో

ఈ విప్లవంలో రిలయన్స్ జియో కేవలం భారతీయ లీడర్‌గానే కాకుండా, ప్రపంచ స్థాయి టెక్నాలజీ పవర్‌హౌస్‌గా అవతరించినట్లు కంపెనీ తెలిపింది. సంస్థ చెప్పిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 2025లో జియో 50 కోట్ల మొబైల్ వినియోగదారుల చారిత్రక మైలురాయిని అధిగమించింది. అక్టోబర్ 31 నాటికి ఆ సంఖ్య 51 కోట్లకు పెరిగింది. కేవలం ఈ ఏడాది మొదటి పది నెలల్లోనే దాదాపు 3 కోట్ల మంది కొత్త వినియోగదారులు చేరారు. కేవలం 5జీ విభాగంలోనే, 2025 చివరి నాటికి జియో వినియోగదారుల సంఖ్య 26 కోట్లకు చేరుకోనుంది. జియో మొత్తం వైర్‌లెస్ డేటా ట్రాఫిక్‌లో 5జీ వాటా ఇప్పుడు 50 శాతంగా ఉంది. 2025 మొదటి తొమ్మిది నెలల్లో ఈ నెట్‌వర్క్ ద్వారా ఏకంగా 162 ఎక్సాబైట్ల (162 బిలియన్ జీబీ) డేటా వినియోగం జరిగింది. 5జీ నెట్‌వర్క్‌కు మారడం వల్ల ఏడాది ప్రారంభంలో 32.3 జీబీగా ఉన్న సగటు జియో వినియోగదారుని నెలవారీ డేటా వినియోగం ఇప్పుడు 38.7 జీబీకి పెరిగింది.

### తెలుగు రాష్ట్రాల్లో తిరుగులేని ఆధిపత్యం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో రిలయన్స్ జియో తిరుగులేని డిజిటల్ లీడర్‌గా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నట్లు కంపెనీ చెప్పింది. 2025 చివరి నాటికి ఈ ప్రాంతంలో జియో వైర్‌లెస్ వినియోగదారుల సంఖ్య 3.2 కోట్లు దాటినట్లు పేర్కొంది. దూకుడుగా విస్తరణ, సాంకేతిక విజయాలతో తెలుగు రాష్ట్రాల్లో జియో టాప్ పర్ఫార్మర్‌గా నిలిచినట్లు తెలిపింది. మొబైల్ కనెక్టివిటీ మాత్రమే కాకుండా, హోమ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలో కూడా కంపెనీ విప్లవాత్మక మార్పులు తెచ్చినట్లు స్పష్టం చేసింది. జియో ఎయిర్‌ఫైబర్ సేవలు మార్కెట్ వాటాలో సింహభాగాన్ని దక్కించుకోవడంతో, రెండు రాష్ట్రాల్లో వైర్‌లైన్ వినియోగదారుల సంఖ్య దాదాపు 20 లక్షలకు చేరుకుందని చెప్పింది.



### 100 కోట్ల దిశగా ప్రయాణం

భారత ప్రభుత్వం ఈ డిజిటల్ ప్రయాణంపై ధీమాగా ఉంది. 2026 నాటికి దేశీయ 5జీ వినియోగదారుల సంఖ్య 43 కోట్లకు చేరుతుందని భావిస్తోంది. మౌలిక సదుపాయాలు మెరుగుపడటం, 5జీ డివైజెస్ అందుబాటులోకి రావడంతో 2030 నాటికి 100 కోట్ల 5జీ వినియోగదారుల లక్ష్యం అసాధ్యమేమీ కాదనే అభిప్రాయాలున్నాయి. 5జీ ప్రారంభించిన కేవలం మూడేళ్లలోనే భారత్ ప్రపంచ నాయకత్వ స్థాయికి చేరుకుంది. ఈ చారిత్రక మార్పులో రిలయన్స్ జియో ముందు వరుసలో నిలిచినట్లు కంపెనీ చెప్పింది.

# ఐటీ ఉద్యోగాలు.. బాగానే పెరిగాయ్..

దేశీయంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగంలో ఈ ఏడాది హైరింగ్ మెరుగ్గా నమోదైంది. గతేడాదితో పోలిస్తే నియామకాలు 16 శాతం పెరిగాయి. 2025లో మొత్తం ఐటీ ఉద్యోగాల డిమాండ్ 18 లక్షలకు చేరినట్లు వర్క్‌ఫోర్స్, టాలెంట్ సొల్యూషన్స్ సేవల సంస్థ క్వెస్ కార్ప్ ఒక నివేదికలో తెలిపింది. దీని ప్రకారం ఐటీ హైరింగ్ మార్కెట్లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జీసీసీ) అత్యధికంగా 27 శాతం వాటా దక్కించుకున్నాయి. 2024లో నమోదైన 15 శాతంతో పోలిస్తే గణనీయంగా ఉద్యోగులను తీసుకున్నాయి. ఇక ప్రోడక్ట్, సాస్ (సాఫ్ట్‌వేర్ యాజ్ ఎ సర్వీస్) సంస్థలు కూడా చెప్పుకోతగ్గ స్థాయిలో రిక్రూట్ చేసుకున్నాయి. అయితే, ఐటీ సర్వీసెస్, కన్సల్టింగ్ విభాగాల్లో మాత్రం నియామకాల వృద్ధి ఒక మోస్తరుగానే నమోదైంది. నిధుల ప్రవాహం నెమ్మదించడంతో స్టార్టప్‌లలో హైరింగ్ కనిష్ట స్థాయి సింగిల్ డిజిట్‌కి పడిపోయినట్లు నివేదిక వివరించింది. అప్పటికప్పుడు పూర్తి స్థాయి ఉద్యోగ విధులను నిర్వర్తించేందుకు సన్నద్ధంగా ఉన్న వారితో పాటు మిడ్ కెరియర్ ప్రొఫెషనల్స్ (4-10 ఏళ్ల అనుభవం) ఉన్నవారి ప్రాధాన్యం లభించింది. మొత్తం హైరింగ్‌లో వీరి వాటా 65 శాతానికి పెరిగింది. 2024లో ఇది 50 శాతం.




### నివేదికలో మరిన్ని విశేషాలు..

మొత్తం డిమాండ్‌లో ఎంట్రీ లెవెల్ ఉద్యోగాల్లో హైరింగ్ వాటా 15 శాతంగా ఉంది. కాంట్రాక్ట్ ఉద్యోగాలకు నియామకాలు మొత్తం ఐటీ హైరింగ్‌లో 10-11 శాతంగా నమోదయ్యాయి. 2024లో ఇది సుమారు 8 శాతంగా నిల్చింది. ఐటీలో నెలకొన్న డిమాండ్‌ని బట్టి చూస్తే ఐటీ కొలువుల్లో కాంట్రాక్ట్ నియామకాల వాటా పెరిగింది. ఏఐ, క్లౌడ్, సైబర్‌సెక్యూరిటీ నైపుణ్యాలు ఉన్న వారిపై కంపెనీలు ప్రధానంగా దృష్టి పెట్టాయి. వచ్చే ఏడాది (2026) ఆసాంతం ఐటీ హైరింగ్ ఇదే విధంగా ఉండొచ్చు. డిజిటల్‌లో స్పెషలైజ్డ్ ఉద్యోగ విధులు, ద్వితీయ శ్రేణి నగరాల పరిధిని దాటి క్రమంగా విస్తరిస్తుండటం వంటి అంశాలు ఇందుకు దన్నుగా ఉంటాయి. ఏఐ, క్లౌడ్, సైబర్‌సెక్యూరిటీ, డేటా ఆధారిత ఉద్యోగాలకు డిమాండ్ నెలకొనవచ్చు. బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్), తయారీ, సాస్, టెలికం రంగాల్లో నియామకాలు ఎక్కువగా ఉండొచ్చు.



### సర్వీసుల్లో ఫ్రెషర్స్, మహిళల నుంచి దరఖాస్తుల వెల్లువ

సర్వీసుల ఆధారిత ఉద్యోగాలవైపు మహిళలు, ఫ్రెషర్స్ మొగ్గు చూపడంతో ఈ ఏడాది ఉద్యోగాలకు దరఖాస్తులు 29 శాతం పెరిగాయి. అప్నాడాట్‌కో నివేదిక ప్రకారం 9 కోట్లకు పైగా జాబ్ అప్లికేషన్లు వచ్చాయి. మెట్రోల పరిధిని దాటి హైరింగ్, డిజిటల్ రిక్రూట్‌మెంట్ సాధనాల వినియోగం పెరిగింది. ఫైనాన్స్, అడ్మినిస్ట్రేటివ్ సర్వీసులు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, హెల్త్‌కేర్ సపోర్ట్ ఉద్యోగాలకు మహిళల నుంచి దరఖాస్తులు 36 శాతం పెరిగి 3.8 కోట్లుగా నమోదయ్యాయి.

### ఇది చదివారా? సత్య నాదెళ్లకు అదో సరదా..

ఇక సర్వీస్, టెక్నాలజీ ఆధారిత రంగాల్లో ఫ్రెషర్ల నుంచి దరఖాస్తులు సుమారు 10 శాతం పెరిగాయి. అప్నాడాట్‌కో పోర్టల్‌లోని ఉద్యోగ దరఖాస్తుల డేటా విశ్లేషణ ఆధారంగా ఈ నివేదిక రూపొందింది. దీని ప్రకారం ఏటా 1 కోటి మంది యువతీ, యువకులు ఉద్యోగాల్లో చేరుతున్నారు. బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా), రిటైల్, లాజిస్టిక్స్, ఈ-కామర్స్, ఆరోగ్య సంరక్షణ, మొబిలిటీ, ఐటీ సర్వీసులు తదితర విభాగాల్లో ఉద్యోగాలకు డిమాండ్ నెలకొంది. చిన్న, మధ్య తరహా సంస్థల్లో (ఎస్ఎంబీ) జాబ్ పోస్టింగ్స్ 11 శాతం పెరిగి 10 లక్షలుగా నమోదైంది. అటు పెద్ద సంస్థల్లో జాబ్ పోస్టింగ్స్ 14 శాతం పెరిగి 4 లక్షలుగా నమోదయ్యాయి. ప్రథమ శ్రేణి నగరాల నుంచి సుమారు 2 కోట్ల దరఖాస్తులు, ద్వితీయ..తృతీయ శ్రేణి నగరాల నుంచి 1.8 కోట్ల అప్లికేషన్లు వచ్చాయి. మహిళల జీతభత్యాలు సగటున 22 శాతం పెరిగాయి.

# జనరేటివ్ ఏఐ కంటే స్పష్టమైన ఫలితాలిచ్చే దిశగా..




## ఏఐ వ్యూహాన్ని మార్చుకుంటున్న సేల్స్ ఫోర్స్

ప్రపంచంలోనే అతిపెద్ద ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఒకటైన సేల్స్ ఫోర్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) విషయంలో తన దూకుడును తగ్గించుకుంటోంది. గత ఏడాది కాలంగా లార్జ్ ల్యాంగ్వేజీ మోడల్స్ పనితీరుపై నమ్మకం సడలడమే ఇందుకు ప్రధాన కారణం. జనరేటివ్ ఏఐ కంటే మరింత స్పష్టమైన ఫలితాలనిచ్చే నిర్ణయాత్మక ఆటోమేషన్ వైపు కంపెనీ మొగ్గు చూపుతోంది.

### నమ్మకం కోల్పోతున్న ఎగ్జిక్యూటివ్‌లు

'ఒక సంవత్సరం క్రితం ఎల్ఎల్ఎంల గురించి మాకున్న నమ్మకం ఇప్పుడు లేదు' అని సేల్స్ ఫోర్స్ ప్రొడక్ట్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజ్న పరులేకర్ అంగీకరించారు. ఏఐ నమూనాల్లో ఉండే రాండమ్‌నెస్ (యాదృచ్ఛికం) వల్ల వ్యాపార పనుల్లో తప్పులు దొర్లే ప్రమాదం ఉందని, అందుకే తమ కొత్త ఉత్పత్తి అయిన ఏజెంట్ ఫోర్స్‌లో మరింత నియంత్రిత ఆటోమేషన్‌ను ప్రవేశపెడుతున్నామని ఆమె వెల్లడించారు.

### సాంకేతిక వైఫల్యాలే కారణమా?

ఏజెంట్ ఫోర్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మురళీధర్ కృష్ణప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏఐ మోడల్స్‌కు ఎనిమిది కంటే ఎక్కువ సూచనలు ఇచ్చినప్పుడు అవి గందరగోళానికి గురవుతున్నాయి. ముఖ్యంగా.. ఎక్కువ సూచనలు ఉంటే ఎల్ఎల్ఎంలు కీలకమైన ఆదేశాలను వదిలివేస్తున్నాయి. వినియోగదారులు అసంబద్ధమైన ప్రశ్నలు అడిగినప్పుడు ఏఐ తన అసలు లక్ష్యాన్ని మర్చిపోయి పక్కదారి పడుతోంది. 25 లక్షల కస్టమర్లు ఉన్న వివింట్ వంటి కంపెనీలు కస్టమర్ సర్వేలను పంపడంలో ఏఐ విఫలమైందని గుర్తించాయి. దీన్ని సరిదిద్దడానికి ఇప్పుడు మళ్లీ పాత పద్ధతిలో 'ట్రిగ్గర్లను' ఏర్పాటు చేయాల్సి వస్తోంది.

### డేటా ఫౌండేషన్లపై దృష్టి

ఏఐ ద్వారా వేల కోట్లు ఆర్జించవచ్చని భావించిన సేల్స్‌ఫోర్స్ సీఈఓ మార్క్ బెనియోఫ్ ఇప్పుడు డేటా ఫౌండేషన్లపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నారు. సరైన డేటా లేకుండా ఏఐ ఇష్టారీతిన ప్రవర్తిస్తుందని చెప్పారు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. ఏఐ ఏజెంట్ల విస్తరణ కారణంగా కంపెనీ తన సహాయక సిబ్బందిని 9,000 నుంచి 5,000కి తగ్గించిందని వెల్లడించారు.

# సాగర గర్భంలో అపార ఖనిజ సంపద..
# వెలికితీత సాధ్యమేనా?

భారతదేశం అనేక ఖనిజాలకు (ఇంధన, లోహ, అలోహ ఖనిజాలు) నిలయం. వీటిని సరైన విధంగా గుర్తించి.. వినియోగించుకుంటే.. దిగుమతి కోసం దాదాపు ఏ దేశం మీద ఆధారపడాల్సిన అవసరం లేదు. భూమిపైన మాత్రమే కాకుండా.. సముద్ర గర్భంలో కూడా విరివిగా లభిస్తాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇండియా.. నేషనల్ గ్యాస్ హైడ్రేట్ ప్రోగ్రామ్ ద్వారా.. సముద్రంలో మీథేన్ హైడ్రేట్ నిక్షేపాలను గుర్తించింది. ఇంతకీ ఇదెందుకు ఉపయోగపడుతుంది?, ఎలా బయటకు తీయాలి?, బయటకు తీయడం వల్ల లాభం ఏమిటనే.. ఆసక్తికర విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

భారతదేశం.. బంగాళాఖాతంలో మాత్రమే కాకుండా, దాని తూర్పు ఖండాంతర అంచున దగ్గర కూడా భారీగా మీథేన్ హైడ్రేట్ నిక్షేపాలను గుర్తించింది. ఈ నిక్షేపాల విలువ ట్రిలియన్ డాలర్లు ఉండవచ్చని అంచనా. కానీ దీనిని (మీథేన్ హైడ్రేట్) సముద్రం నుంచి బయటకు తీయగల సరైన టెక్నాలజీ ప్రస్తుతానికి అందుబాటులో లేదు. అంతే కాకుండా దీనిని బయటకు తీయడానికి యునైటెడ్ నేషన్ కన్వెన్షన్ ఆన్ ది లా ఆఫ్ ది సీ ద్వారా కొన్ని హక్కులను పొందాల్సి ఉంటుంది.

### మీథేన్ హైడ్రేట్‌ను బయటకు తీయడం కష్టమా?, ఎందుకు?

సముద్రం అడుగున ఉన్న భూభాగం చల్లగా (0-4 డిగ్రీ సెంటీగ్రేడ్ టెంపరేచర్) ఉంటుంది. కాబట్టి ఇక్కడ మీథేన్ హైడ్రేట్ గడ్డ కట్టుకుని ఉంటుంది. అయితే దీనిని బయటకు తీయాలని ప్రయత్నించినప్పుడు.. కొంత ఉష్ణోగ్రత వల్ల కరిగిపోవచ్చు. ఉష్ణోగ్రత పెరిగేకొద్దీ మీథేన్ హైడ్రేట్ ఆవిరయ్యే అవకాశం ఉంటుంది. డీ-ప్రెషరైజేషన్, థర్మల్ స్టిమ్యులేషన్, వంటి టెక్నాలజీలను ఉపయోగించి లేదా కొన్ని రసాయన పద్ధతుల ద్వారా మీథేన్ హైడ్రేట్ బయటకు తీయవచ్చు. కానీ సముద్ర గర్భంలో ఎక్కువ సేపు పని చేయడం అనేది చాలా కష్టమైన పని. అంతే కాకుండా పనిచేస్తున్నప్పుడు మీథేన్ విడుదలైతే చాలా ప్రమాదం. దీనికోసం ఎక్కువ డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది.

### మీథేన్ హైడ్రేట్ వల్ల ఉపయోగాలు

సముద్రంలోని భారీ మీథేన్ హైడ్రేట్‌ను బయటకు తీస్తే చాలా ఉపయోగాలు ఉన్నాయి. ప్రధానంగా గ్యాస్ దిగుమతులు తగ్గించవచ్చు. విద్యుత్ ఉత్పత్తి, వంట గ్యాస్, పరిశ్రమల్లో ఉపయోగించవచ్చు. భవిష్యత్ తరాలు ఉపయోగించుకోవడానికి నిల్వ చేసుకుపోవచ్చు. బొగ్గు, పెట్రోలియంతో పోలిస్తే.. మీథేన్ హైడ్రేట్ ఉపయోగం వల్ల కాలుష్యం తగ్గుతుంది. గ్యాస్ ధరలు కూడా తగ్గుతాయి.





### పరిధి దాటితే పరిస్థితులు తీవ్రం!

సముద్రం అనేది ఏ ఒక్క దేశం అధీనంలో ఉండదు. ఇది మొత్తం అంతర్జాతీయ చట్టాలకు లోబడి ఉంటుంది. కేవలం తీరరేఖ నుంచి 12 నాటికల్ మైళ్ల దూరం మాత్రమే ఆ దేశం ఆధీనంలో ఉంటుంది. అయితే తీరరేఖ నుంచి 200 నాటికల్ మైల్స్ వరకు ఉన్న సముద్రంలో లభించే వనరులను దేశం ఉపయోగించుకునే అధికారం ఉంటుంది. ఈ పరిధి ఏ దేశం దాటినా పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి. కాబట్టి సముద్రంలోని నిక్షేపాలను ఏ ఒక్క దేశం స్వాధీనం చేసుకోవడం అనేది సాధ్యం కాదు.

# ఏఐల మెదడుకు ఇండియన్లే మేత

## ప్రపంచంలో అత్యధిక యూజర్లు భారతీయులే
## చాట్‌జీపీటీకి 14.5 కోట్ల వినియోగదారులు
## జెమినైకి 10.5 కోట్ల నెలవారీ యూజర్లు
## 'బ్యాంక్ ఆఫ్ అమెరికా సెక్యూరిటీస్' నివేదిక



ఏఐ యాప్‌లకు ఇండియా అతిపెద్ద యాక్టివ్ యూజర్-బేస్ మార్కెట్‌గా అవతరించిందని 'బ్యాంక్ ఆఫ్ అమెరికా సెక్యూరిటీస్' తాజా నివేదిక వెల్లడించింది. ఏఐ యాప్‌లకు ప్రపంచంలోనే అత్యధికంగా ఇండియాలో రోజువారీ, నెలసరి యూజర్లు ఉన్నారని తెలిపింది. అత్యధికంగా చాట్ జీపీటీకి 14.5 కోట్ల నెలవారీ వినియోగదారులు ఉంటే తరువాతి స్థానంలో 10.5 కోట్ల మందితో జెమినై ఉంది. ఓపెన్ ఏఐకి చెందిన 'చాట్‌జీపీటీ', గూగుల్‌కు చెందిన 'జెమినై', పెర్‌ప్లెక్సిటీ వంటి యాప్‌లకు ప్రపంచవ్యాప్తంగా భారీగా వినియోగదారులు పెరుగుతున్న సంగతి తెలిసిందే. కానీ, వీటికి ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో రోజువారీ, నెలవారీ యాక్టివ్ యూజర్లు భారత్‌లో ఉన్నారని బ్యాంక్ ఆఫ్ అమెరికా సెక్యూరిటీస్ నివేదిక వెల్లడించింది. 2025 నవంబరు నాటికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న నెలవారీ యాక్టివ్ యూజర్‌లలో.. జెమినైకి 31 శాతం, పెర్‌ప్లెక్సిటీలను 38 శాతం మంది భారతీయులే కావడం గమనార్హం. ఇక వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వాటి వినియోగంలోనూ భారత్ దూసుకుపోతోంది. ప్రపంచంలోని మొత్తం వాట్సాప్ వినియోగదారుల్లో మనవాళ్లు 32 శాతం కాగా, ఇన్‌స్టాగ్రామ్ యూజర్లలో భారతీయులు 31 శాతం కావడం విశేషం.

# హీరోయిన్‌తో మాట్లాడకూడదని కండిషన్ పెట్టారు!



విమానం హైజాక్ నేపథ్యంలో సోనమ్ కపూర్ ప్రధాన పాత్రలో నటించిన నీర్జా (2016) సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే గాక ఉత్తమ హిందీ చలనచిత్రంగా జాతీయ అవార్డును గెలుచుకుంది. ఈ సినిమా నిజ జీవిత థ్రిల్లర్ కథ. రామ్ మాధ్వానీ దర్శకత్వం వహించారు. ఈ హిస్టారికల్ డ్రామాలో జిమ్ సర్భ్ హైజాకర్‌గా నటించాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అతడు చెప్పిన కొన్ని సంగతులు ఆసక్తిని రేకెత్తించాయి. ముఖ్యంగా సినిమా చిత్రీకరణ సమయంలో చిత్రకథానాయిక సోనమ్ కపూర్ తో మాట్లాడేందుకు తనకు అనుమతి లేదని జిమ్ సర్భ్ చెప్పాడు. సెట్ లో ఒకరికొకరు మాట్లాడుకోవద్దని దర్శకుడు కండీషన్ పెట్టాడు. దానికి కారణం హైజాకింగ్ పరిస్థితిలో సీరియస్‌నెస్ ఎలివేట్ కావాలనేది అతడి ఆలోచన.

విమానం హైజాక్ అయ్యాక హైజాకర్లు మాత్రమే వారిలో వారు మాట్లాడుకోగలరు. విమాన సిబ్బంది మాత్రం వారిలో వారు ఒకరితో ఒకరు మాట్లాడుకోగలరు. ఇది సీరియస్ షూటింగ్. దర్శకుడు ప్రాక్టికల్ గా ఆలోచించాడని జిమ్ సర్భ్ అన్నారు. దర్శకుడు రామ్ ఇలాంటి కథాంశాన్ని ధైర్యంగా ఎంచుకోవడమే గాక, సినిమా తీసే కళకు అంకితమై పని చేసాడని జిమ్ సర్భ్ ప్రశంసించాడు. ఇలాంటి సీరియస్ సెటప్ ఉన్న వేరే ఏదైనా చేయాలని ఆశిస్తున్నాను అని కూడా చెప్పాడు. దానికి లొంగిపోయి పని చేయాలి. అది ఎక్కడికి తీసుకెళుతుందో తెలీదు...అని నీర్జా అనుభవాన్ని గుర్తు చేసుకున్నాడు. అలాగే నిర్జా పోస్టర్ ని కూడా ఎంతో క్రియేటివ్ గా మలిచారని జిమ్ సర్భ్ ప్రశంసించారు. ఈ పోస్టర్ లో సోనమ్ ని పాయింట్ బ్లాంక్ లో గన్ గురి పెట్టి మరో చెయ్యి కనిపిస్తుంది. అది తన చేతిలా అనిపించదని జిమ్ సర్భ్ గుర్తు చేసుకున్నాడు. ఎంత సీరియస్ మేకింగ్.. అతడు ఆ పద్ధతిని అనుసరించాలనుకున్నాడు. రామ్ మనందరినీ పిచ్చివాళ్లను చేయాలనుకున్నాడు అని అన్నాడు. నీర్జ 1986 విమానం హైజాక్ ఆధారంగా రూపొందించబడిన బయోపిక్. పాకిస్తాన్- కరాచీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైజాక్ కి గురైన పాన్ ఆమ్ విమానంలోని ప్రయాణీకులను, సిబ్బందిని కాపాడటానికి తన ప్రాణాలను త్యాగం చేసిన భారతీయ విమాన ప్రయాణీకురాలు నీర్జా భానోత్ ధైర్య సాహసాల కథను తెరపై ఆవిష్కరించారు. నిర్జా భానోత్ 23వ పుట్టినరోజుకు రెండు రోజుల ముందు జరిగిన ఉదంతం ఇది. ఈ చిత్రంలో సోనమ్ కపూర్ ప్రధాన పాత్ర పోషించింది. ఇందులో శేఖర్ రాద్జియాని, షబానా అజ్మీ, యోగేంద్ర టికు, కవి శాస్త్రి తదితరులు నటించారు.

# డిమాండ్ వల్లే అమ్మడికి అవకాశాలు లేవా..?

సీతారామం సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన బాలీవుడ్ భామ మృణాల్ ఠాకూర్ ఆ సినిమా సక్సెస్ అవ్వడమే కాదు ఆమెకు కెరీర్ లో ఒక మంచి జోష్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత హిందీలో కూడా మృణాల్ కి వరుస ఆఫర్లు వస్తున్నాయి. ఇక తెలుగులో కూడా సీతారామం సీతామహాలక్ష్మి గా ప్రేక్షకుల మనసులు గెలుచుకుంది. ఆఫ్టర్ సీతారామం నానితో హాయ్ నాన్న సినిమా చేసి అది కూడా హిట్ సాధించింది మృణాల్. నానితో మృణాల్ చేసిన హాయ్ నాన్న ఎమోషనల్ ఎంటర్టైనర్ గా వచ్చింది. సినిమాలో మ్యూజిక్ కూడా ప్రేక్షకులకు బాగా ఎక్కేసింది. వచ్చీరాగానే రెండు హిట్ సినిమాలు చేసిన మృణాల్ ని తెలుగు ఆడియన్స్ స్టార్ క్రేజ్ ఇచ్చేస్తారు అనుకున్నారు. ఐతే థర్డ్ అటెంప్ట్ గా అమ్మడు విజయ్ దేవరకొండతో ది ఫ్యామిలీ స్టార్ సినిమా చేసింది. ఆ సినిమాలో తన పోర్షన్ వరకు మెప్పించినా ఓవరాల్ గా సినిమా వర్క్ అవుట్ అవ్వకపోవడంతో ఫ్లాప్ అయ్యింది. రెండు హిట్లు పడ్డాక పాపులర్ అయిన మృణాల్ మొదటి ఫ్లాప్ కి షాక్ అయ్యింది. అయితే ఆ తర్వాత ఛాన్స్ లు కూడా రావట్లేదు. మరోపక్క హిందీలో ఇప్పుడు వరుస సినిమాలతో బిజీ అవుతుంది మృణాల్ ఠాకూర్. ఒకేసారి తెలుగు ఆఫర్, హిందీ ఆఫర్ వస్తే హిందీనే పిక్ చేసుకుంటుందట మృణాల్ ఠాకూర్. అంతేకాదు తెలుగులో రెమ్యునరేషన్ ఇంకా ఎక్కువ కావాలని డిమాండ్ చేస్తుందని కూడా చెబుతున్నారు. ఐతే బాలీవుడ్ లో మృణాల్ ఆల్రెడీ క్రేజ్ కొనసాగిస్తుంది కాబట్టి అక్కడ భారీగానే పారితోషికం అందుకుంటుందని తెలుస్తుంది. మరి నిజంగానే మృణాల్ టాలీవుడ్ సినిమాలను రెమ్యునరేషన్ కోసమే కాదంటుందా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఓ పక్క తన గ్లామర్ తో ఫోటో షూట్స్ చేస్తూ ఫాలోవర్స్ కి పిచ్చెక్కేలా చేస్తున్న మృణాల్ తెర మీద చేసే పాత్రల్లో తన అభినయంతో ఆకట్టుకుంటుంది. మృణాల్ తో కంప్లీట్ గా ఒక రొమాంటిక్ రోల్ చేయిస్తే బెటర్ అని ఆడియన్స్ కోరుతున్నారు. మరి అలాంటి సినిమా ఎవరితో పడుతుంది అన్నది చూడాలి. మృణాల్ ఠాకూర్ మాత్రం తెలుగులో ఎలాంటి అవకాశం వచ్చినా తాను ఎప్పుడూ రెడీ అనేస్తుంది. ఒకటి రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నాయని తెలుస్తుంది. అవి ఏంటన్నది త్వరలో తెలుస్తుంది.





# సూపర్ హిట్ ఫ్రాంచైజీ హీరోయిన్ బిగ్ ట్విస్ట్..!

బాలీవుడ్‌లో హిట్ సినిమాల ఫ్రాంచైజీల జోరు నడుస్తోంది. ఈ మధ్య కాలంలో పలు ఫ్రాంచైజీ సినిమాలు వచ్చి పాజిటివ్ రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అందుకే ముందు ముందు రాబోతున్న ఫ్రాంచైజీ సినిమాల కోసం అభిమానులు, సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. షారుఖ్ ఖాన్ నటించిన 'డాన్' ఫ్రాంచైజీ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దాంతో డాన్ 3 సినిమా కోసం చాలా కాలంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. డాన్ 2 వచ్చి దశాబ్ద కాలం దాటిన నేపథ్యంలో ఈ ఫ్రాంచైజీలో మూడో పార్ట్‌కి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ మధ్య డాన్ 3 అధికారిక ప్రకటన వచ్చిన విషయం తెల్సిందే. డాన్ 3 లో షారుఖ్ ఖాన్ కాకుండా రణ్వీర్ సింగ్ నటించబోతున్నాడు. ఇప్పటికే ఆ విషయమై అధికారిక ప్రకటన వచ్చింది. అయితే సినిమాలో కీలక పాత్రలో బాలీవుడ్ స్టార్స్ పలువురు కనిపించబోతు న్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. దర్శకుడు ఫర్హాన్ అక్తర్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. డాన్ 3 సినిమాను ప్రకటించిన సమయంలో రణ్వీర్ సింగ్‌కు జోడీగా ముద్దుగుమ్మ కియారా అద్వానీని ఎంపిక చేయడం జరిగింది. దాదాపు ఏడాది క్రితమే టాక్స్ నడిచాయి. ఆ సమయంలో కియారా అద్వానీ డాన్ 3 లో నటించేందుకు ఆసక్తి కనబర్చింది, అంతే కాకుండా ఆ సినిమా షూటింగ్ కోసం ఎదురు చూస్తున్నట్లు సన్నిహితులతో చెబుతూ ఉండేది. డాన్ 3 షూటింగ్ ప్రారంభంలో జాప్యం జరగడంతో పాటు, కియారా అద్వానీ గర్భవతి కావడంతో సందిగ్ధం నెలకొంది. డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ నటించాలంటే సినిమా మరో ఏడాదిన్నర నుంచి రెండేళ్ల సమయం వెయిట్ చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే కియారా అద్వానీ ప్రస్తుతం గర్భవతి కావడంతో, ఆమె బిడ్డకు జన్మనిచ్చి, కొన్నాళ్ల విశ్రాంతి తీసుకునే వరకు వెయిట్ చేయాల్సి ఉంటుంది. అందుకే కియారా అద్వానీ స్థానంలో మరో హీరోయిన్‌ను ఎంపిక చేసే విషయమై మేకర్స్ చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం డాన్ 3 సినిమాలో కియారా అద్వానీ స్థానంను కృతి సనన్ భర్తీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఆరంభం నుంచి ప్రారంభం కాబోతున్న డాన్ 3 షూటింగ్‌కి కియారా అద్వానీ పాల్గొనే అవకాశాలు లేవు. అందుకే ఈ సినిమాలో ఆమెకు బదులుగా బాలీవుడ్‌లో ఈ మధ్య ఫుల్ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ కృతి సనన్ ని ఎంపిక చేయడం జరిగిందని తెలుస్తోంది. ఈమధ్య కాలంలో కియారా అద్వానీ పలు సినిమాలను గర్భం దాల్చడం వల్ల వదులుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. వాటన్నింటిలో డాన్ 3 ఖచ్చితంగా చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా చెప్పుకోవాలి. వార్ 2 సినిమాతో రాబోతున్న కియారా అద్వానీకి డాన్ 3 మిస్ కావడం కెరీర్‌లోనే బిగ్ పాయింట్‌గా నిలిచే అవకాశాలు ఉన్నాయి. కియారా అద్వానీ 2027 వరకు రీ ఎంట్రీ ఇచ్చే అవకాశాలు లేవని ఆమె సన్నిహితులు అంటున్నారు. కియారా అద్వానీ మాత్రం ఎప్పుడు రీ ఎంట్రీ అనే విషయాన్ని క్లారిటీ ఇవ్వలేదు.






# రాజు గారికి కలిసి వచ్చేలా ఇవానా సక్సెస్ ..!



ఒక సినిమా సక్సెస్ అయితే ఆ సినిమాకు పనిచేసిన వారందరికీ మంచి జోష్ ఇస్తుంది. అంతేకాదు ఆ హిట్ వల్ల నెక్ట్స్ త్వరగా అవకాశాలు వస్తాయి. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న సినిమాలకు ఇంకాస్త బజ్ పెరుగుతుంది. ఐతే లేటెస్ట్ గా ఒక సినిమా హిట్ తో అగ్ర నిర్మాత దిల్ రాజుకి కూడా కలిసి వచ్చేలా ఉంది. ఇంతకీ అసలు ఇక్కడ మ్యాటర్ ఏంటంటే తమిళ్ లో సక్సెస్ అయిన లవ్ టుడే సినిమాను తెలుగులో డబ్ చేసి రిలీజ్ చేశాడు దిల్ రాజు. ఆ సినిమా యూత్ ఆడియన్స్ కి విపరీతంగా నచ్చేసింది. తెలుగులో కూడా సినిమా హిట్ అయ్యింది. ప్రదీప్ రంగనాథ్, ఇవానా జంటగా నటించిన లవ్ టుడే తెలుగులో కూడా సక్సెస్ అవ్వడంతో వెంటనే దిల్ రాజు ఇవానాని తన నెక్ట్స్ సినిమా లో తీసుకున్నారు. తన ఇంటి వారసుడు ఆశిష్ హీరోగా తెరకెక్కిస్తున్న సెల్ఫిష్ సినిమాలో ఇవానా హీరోయిన్ గా నటించింది. విశాల్ కాశి డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా డిఫరెంట్ కథతో రాబోతుందని తెలుస్తుంది. సినిమా నిర్మాణంలో సుకుమార్ రైటింగ్స్ కూడా భాగం అవుతున్నాడు. ఈ సినిమా ఎప్పుడో రిలీజ్ అవ్వాల్సి ఉన్నా ఆశిష్ తో లవ్ మీ అనే సినిమా తీసి దాన్ని ముందు రిలీజ్ చేశారు. ఐతే సెల్ఫిష్ అవుట్ పుట్ పై దిల్ రాజు అంత సాటిస్ఫైడ్ గా లేరని అందుకే సినిమా రిలీజ్ ఆపారని తెలుస్తుంది. ఐతే లేటెస్ట్ గా ఇవానా శ్రీవిష్ణుతో సింగిల్ సినిమా చేసింది. ఆ సినిమా సూపర్ హిట్ టాక్ తో దూసుకెళ్తుంది. లవ్ టుడే డబ్బింగ్ సినిమా తో ఇవానా తెలుగు సక్సెస్ అందుకోగా స్ట్రైట్ గా సింగిల్ తో కూడా హిట్ అందుకుంది. సో ఇవానా హిట్ మేనియా కచ్చితంగా సెల్ఫిష్ సినిమాకు కలిసి వస్తుందని చెప్పొచ్చు. అందుకే సెల్ఫిష్ సినిమాపై దిల్ రాజు ఫోకస్ చేస్తున్నారని తెలుస్తుంది. ఆశిష్ ఈమధ్యనే మరో సినిమా మొదలు పెట్టాడు. దిల్ రాజు, శిరీష్ లు ఎలాగైనా ఆశిష్ ని హీరోగా నిలబెట్టాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. సెల్ఫిష్ నుంచి రిలీజైన సాంగ్ కూడా బాగానే క్లిక్ అయ్యింది.ఇవానా లక్ సెల్ఫిష్ టీం కు కలిసి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# థాయ్ అందాల నడుమ నైరా స్కిన్ షో

తెలుగు సినిమా 'ఆ ఒక్కడు'తో 2009లో సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నైరా బెనర్జీ. మొదటి సినిమా పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అయినా కూడా ప్రయత్నాలు ఆపలేదు. తదుపరి ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తెలుగు సినిమాలతో పాటు హిందీ సినిమాల్లోనూ నటించింది. కానీ అక్కడ, ఇక్కడ ఆశించిన స్థాయిలో విజయాలను దక్కించుకోలేక పోయింది. రామ్ చరణ్ హీరోగా నటించిన ఆరంజ్ సినిమాలో స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చింది. అది కూడా ఈమెకు ఆఫర్లు తెచ్చి పెట్టడంలో విఫలం అయింది. తెలుగులో ఈమె చేసిన సినిమాలు పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. ఇప్పటికీ ఈమెకు తెలుగు ప్రేక్షకుల్లో గుర్తింపు లేదని చెప్పాలి. మలయాళం, కన్నడం, తమిళ్ భాషల సినిమాల్లోనూ ఈమెకు ఆఫర్లు వచ్చాయి. కానీ అవేవి ఈమె కెరీర్‌కి టర్న్ తీసుకు రాలేక పోయాయి. దాంతో 2017 నుంచి సినిమాలకు దూరంగా ఉంటూ వచ్చింది. కన్నడంలో ఈమె నటించి పులి సినిమా చివరిది. వెండి తెరకు దూరంగా ఉంటున్న నైరా బెనర్జీ బుల్లి తెరపై ఎంట్రీ ఇచ్చింది. బుల్లి తెరపై ఈమెకు మంచి స్పందన లభించింది. 2019 నుంచి బుల్లి తెరపై ఈమె సందడి కొనసాగుతోంది. హిందీ టీవీ షోలు, రియాల్టీ షో ల్లో ఈమె పాల్గొనడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఉన్నప్పటికీ ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాకపోవడంతో ఇప్పటి సినిమాల్లో సక్సెస్ దక్కించుకోలేదు. కరోనా సమయం నుంచి సినిమాలకు దూరంగా ఉంటున్న ఈమెకు చిన్నా చితకా ఆఫర్లు వచ్చినా సున్నితంగా తిరస్కరిస్తుందని తెలుస్తోంది. అయితే సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూనే ఉంటుంది. తాజాగా థాయ్‌లాండ్‌లో సెయిలింగ్‌కు వెళ్లాను అంటూ కొన్ని ఫోటోలను షేర్ చేసింది. ఆ ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. అక్కడి అందాలను పంచుకున్న నైరా తన అందాల విందును చేసింది. నైరా అందాలకు నెటిజన్స్ చూపు తిప్పుకోలేక పోతున్నారు. ఈ మధ్య కాలంలో నైరా బెనర్జీ సోషల్ మీడియాలో ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం వల్ల వార్తల్లో నిలుస్తోంది. అందమైన పింక్ బికినీలో ఈమె చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అందమైన థాయిలాండ్‌లో అంతకు మించిన అందమైన నైరా బెనర్జీ అందాల ఆరబోత ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ఇంత అందంగా ఉంటే ఎలా అమ్మడు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో ఈ అమ్మడి జోరు కంటిన్యూ అవుతోంది. ఏకంగా ఆరు మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్ ఉన్న ఈ అమ్మడు ఏ ఫోటోలు షేర్ చేసినా వైరల్ అవుతూ ఉంటాయి. అలాంటిది ఇప్పుడు ఈ ఫోటోలతో మరోసారి ఆమె వైరల్ అవుతోంది. నైరా ఇంత అందంగా ఉన్నా సినిమా ఇండస్ట్రీలో రావాల్సిన గుర్తింపు దక్కక పోవడం నిరాశను కలిగిస్తుందని చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. నాలుగు పదుల వయసుకు చేరువ అవుతున్నా కూడా ఈ అమ్మడి యొక్క అందాల జోరు మాత్రం తగ్గడం లేదు.





శివసూర్య
తెలుగు దిన పత్రిక
శుక్రవారం - 12 - జూన్ - 2026

health

# డెంగ్యూ, మలేరియాలకు దివ్యౌషధం ఈ ఆకు..



లైఫ్ : శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్‌ను తొలగించడానికి లేదా రక్తాన్ని శుద్ధి చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాదు అనేక వ్యాధులను నయం చేయడంలో కీలక పాత్రపోషిస్తుంది. ఇంతకీ ఏమిటి ఆ ఆకు అంటే..? తిప్పతీగ ఆకు.. అవును.. తిప్పతీగ ఆకు తీసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు.. అవేంటంటే..? తిప్పతీగ ఆకు.. దీనిని ఇంగ్లిష్ లో గిలోయ్ అంటారు. ఇది శరీరం రోగనిరోధక శక్తిని పెంచడంలో చాలా ప్రభావవంతంగా పరిగణిస్తారు. ముఖ్యంగా ఈ ఆకు డెంగ్యూ, మలేరియా, స్వైన్ ఫ్లూ మొదలైన వాటికి చాలాబాగా పనిచేస్తుంది. పచ్చి ఆకు తోపాటు, క్యాప్సూల్స్, జ్యూస్, పౌడర్ అన్నీ నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరచడంలోనూ, మధుమేహం లేదా ఆర్థరైటిస్ నుంచి బయటపడటానికి ఎంతో బాగా పనిచేస్తుందని పలు పరిశోధనలు వెల్లడించాయి.

### మధుమేహం..

మధుమేహం విషయంలో కూడా తిప్పతీగ ఆకులు, కాండం లేదా వేరుతో కషాయాలను తయారు చేసుకుని తాగడం ద్వారా, రక్తంలో చక్కెర స్థాయిని అద్భుతమైన రీతిలో నియంత్రిస్తుందని చెబుతున్నారు. అంతేకాకుండా, అసాధారణమైన ఇన్సులిన్ స్థాయిలను నియంత్రించడంలో కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

### ఆర్థరైటిస్ నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి..

ఆర్థరైటిస్‌లో తిప్పతీగ ఒక వరంలా పనిచేస్తుంది. రోజువారీ ఆహారంలో దీనిని చేర్చుకోవడం ద్వారా కీళ్ల నొప్పుల సమస్యను కూడా



తగ్గించుకోవచ్చు. ఇందుకోసం ఎండబెట్టి పొడి చేసి రాత్రి వేడి పాలతో తాగి నిద్రిస్తే.. ఇది మీ నిద్రను మెరుగుపరచడమే కాకుండా కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుంది.


### జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది..

రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో తిప్పతీగకు పోటీ లేదు. దీనిని తీసుకోవడం ద్వారా గ్యాస్, అసిడిటీ , మలబద్ధకం వంటి సమస్యలు రాకుండాచేస్తుంది. ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తిప్పతీగ ఆకుల రసం తీసుకోవడం వల్ల జీర్ణశక్తికి అపారమైన ప్రయోజనాలు లభిస్తాయి.

### ఒత్తిడికి..

తిప్పతీగ తీసుకోవడం వల్ల శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ తొలగిపోతాయి. అంతేకాదు ఇది ఒత్తిడిని తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. టాక్సిన్స్ తొలగిపోయిన తర్వాత, మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగితుంది. ఇలాంటి కచ్చితమైన ఆరోగ్య సమాచారాన్ని అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు అందించే మరిన్ని విషయాలను మీరు తెలుసుకోవాలంటే సాక్షి లైఫ్ ను ఫాలో అవ్వండి..

## డ్రాగన్ పండులో ఉండే మ్యాజిక్ తెలిస్తే నమ్మలేనిఆరోగ్య ప్రయోజనాలు



డ్రాగన్ పండు చూడటానికి పింకు రంగులో కనిపిస్తుంది. ప్రస్తుతం మన దేశంలో కూడా విపరీతంగా వినియోగిస్తున్నారు. ప్రధానంగా యూఎస్, కరేబియన్, ఆస్ట్రేలియా, వియత్నం, థాయిలాండ్, మలేషియా దేశంలో ఇది పండుతుంది. డ్రాగన్ ఫ్రూట్ మన డైట్ లో చేర్చుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. అంతేకాదు ఇమ్యూనిటీ కూడా బూస్ట్ ఇస్తుంది. రెగ్యులర్గా మన డైట్ డ్రాగన్ చేర్చుకోవడం వల్ల చర్మ ఆరోగ్యం కూడా బాగుంటుంది. డ్రాగన్ ఫ్రూట్ తింటే ఇమ్యూనిటీ లెవెల్స్ కూడా పెరుగుతాయి. అంతే కాదు రక్తంలో చక్కెర స్థాయిలు కూడా అదుపులో ఉంటాయి. ఇది చర్మ ఆరోగ్యానికి సహాయం ఉత్పత్తికి తోడ్పడుతుంది. డ్రాగన్ పండులో ఉండే యాంటీ ఆక్సిడెంట్సు, బెటాలైన్, ఫెనోలిక్ కాంపౌండ్, విటమిన్ సి డ్రాగన్ ఫ్రూట్ ఫ్రీ ర్యాడికల్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్ నివారించి సెల్ డ్యామేజ్ కాకుండా ఇది సహాయపడుతుంది. ప్రాణాంతక గుండె, కాన్సర్ సమస్యలు రాకుండా ఇది కాపాడుతుంది. డ్రాగన్ పండులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది మంచి ఆరోగ్య కరమైన పేగు బ్యాక్టిరియా సహాయపడుతుంది. కొన్ని నివేదికల ప్రకారం డ్రాగన్ పండు తీసుకోవడం వల్ల కడుపు సమస్యలు తగ్గిపోతాయి. డ్రాగన్ పండు ఇమ్యూనిటీ పోస్టు ఇస్తుంది. తద్వారా సీజనల్ జబ్బులు రాకుండా ఉంటాయి. హానికర బ్యాక్టిరియా పెరగకుండా ఫంగల్ పెరుగుదలకు నివారిణిగా ఇది పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేయడం వల్ల సీజనల్ జబ్బులు బారిన పడకుండా ఉంటారు. అంతేకాదు డ్రాగన్ పండులో క్యాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇందులోనే మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. మంట నొప్పుల సమస్య కూడా రాదు.

# ‘విటమిన్ సి ’ రామ రక్ష

శక్తిమంతమైన సూక్ష్మపోషకాల్లో విటమిన్ సి ఒకటి. ఇది శరీరంలో రకరకాల పనుల్లో పాలు పంచుకుంటుంది. చర్మం, కండర బంధనాలు, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటానికి అత్యవసరమైన కొలాజెన్ ప్రొటీన్ తయారీ.. గాయాలు, గాయాలతో తలెత్తే మచ్చలు మానటం.. ఎముకలు, మృదులాస్థి, దంతాల బలోపేతం.. శాకాహారం నుంచి ఐరన్ శోషణ వంటివన్నీ దీని చలవే. ఇంతటి మహా పోషకం కాబట్టే ఆరోగ్య సంరక్షణలో దీనికి అంత ప్రాధాన్యం. దీనిపై అపోహలకూ కొదవలేదు. మాత్రల రూపంలో పెద్దమొత్తంలో తీసుకోవాలని భావించేవారు ఎందరో. ఇందులో నిజమెంత? మన శరీరం విటమిన్ సి తయారు చేసుకోలేదు. ఆహారం ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. రోజుకు ఎంత అవసరమనేది వయసు, లింగ భేదం, జీవిత దశలను బట్టి ఆధారపడి ఉంటుంది. వ్యక్తుల ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలి వంటి వాటిని బట్టి కొందరికి ఎక్కువ, తక్కువ అవసరమవ్వచ్చు. పెద్దవారిలో (19 ఏళ్లు పైబడిన) మగవారికి 90 ఎంజీ, ఆడవారికి 75 ఎంజీ, గర్భిణులకు 85 ఎంజీ, పాలిచ్చే తల్లులకు 120 ఎంజీ అవసరం. (పొగతారేవారైతే మామూలు వాళ్ల కన్నా 35 ఎంజీ అదనంగా తీసుకోవాలి)

### ఇలా మేలు చేస్తుంది


సహజ రక్షణ వ్యవస్థలను మెరుగు పరచటం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావటానికి.. అది సక్రమంగా, సమర్థంగా పనిచేయటంలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. నాడీ కణాల మధ్య సమాచార ప్రసారానికి తోడ్పడే సమాచార వాహకాల తయారీకీ సాయం చేస్తుంది. కొందరికి వయసు మీద పడుతున్నకొద్దీ కంట్లోని మాక్యులా క్షీణిస్తుంటుంది (ఏఎండీ). ఆహార రూపంలో విటమిన్ సి తీసుంటే ఇది ముదిరే వేగం తగ్గుతున్నట్టు తేలింది. పెద్దమొత్తంలో విటమిన్ సితో శుక్లాల ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది గానీ మాత్రలతో మిశ్రమ ఫలితాలే కనిపించాయి. విటమిన్ సి అత్యంత శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్ కూడా. విచ్చలవిడిగా సంచరిస్తూ కణాలు, కణజాలాలను దెబ్బతీసే విశృంఖల కణాలనూ నిలువరిస్తుంది. ఇలా క్యాన్సర్ల ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది. అలాగని మాత్రలు వేసుకుంటే చాలనుకుంటున్నారేమో. ఒక్క విటమిన్ సి మాత్రలతో అంత ఉపయోగమేమీ ఉండదు.

### అతిగా తీసుకోవద్దు

సాధారణంగా విటమిన్ సి సురక్షితమైందే. కానీ అతిగా.. అంటే రోజుకు 2,000 ఎంజీ కన్నా ఎక్కువగా తీసుకుంటే శరీరం శోషించుకోలేదు. ఫలితంగా విరేచనాలు, వికారం, కడుపు నొప్పి వంటి దుష్ప్రభావాలు తలెత్తొచ్చు. అరుదుగా.. ముఖ్యంగా కిడ్నీ జబ్బులతో బాధపడేవారికి కిడ్నీ రాళ్లు ఏర్పడొచ్చు. గర్భిణులు మరీ ఎక్కువగా తీసుకుంటే పుట్టిన తర్వాత పిల్లల్లో విటమిన్ సి మోతాదుల మీద ప్రభావం చూపొచ్చు.

### అపోహలు వద్దు

విటమిన్ సి జలుబును నివారిస్తుందని, ఒకవేళ జలుబైనా త్వరగా తగ్గేలా చేస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ ఇదేమంత నిజం కాదని




పరిశోధనలు సూచిస్తున్నాయి. తరచూ విటమిన్ సి తీసుకోవటం వల్ల జలుబు వచ్చే అవకాశాలు తగ్గుతున్న దాఖలాలు కనిపించలేదు. జలుబుతో బాధపడే రోజులను, తీవ్రతను కొంతవరకు తగ్గిస్తున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల జలుబు నివారణకు ప్రత్యేకించి విటమిన్ సి మాత్రలు వాడాల్సిన పనేమీ లేదు. ఆహారం ద్వారా తగినంత లభించేలా చూసుకుంటే చాలు. అధిక రక్తపోటు, గుండెజబ్బును విటమిన్ సి తగ్గిస్తుందనేది మరికొందరి నమ్మకం. విటమిన్ సి, గుండె ఆరోగ్యం మధ్య సంబంధం ఉంటున్నట్టు స్పష్టంగా బయటపడలేదు. దీన్ని పెద్దమొత్తంలో.. ముఖ్యంగా పండ్లు, కూరగాయల ద్వారా తీసుకుంటే గుండె జబ్బు, పక్షవాతం ముప్పు తగ్గుతున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ సిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలే దీనికి కారణం. అయితే గుండెజబ్బు తగ్గటం, నివారణలో విటమిన్ సి మాత్రలతో పెద్దగా ప్రయోజనాలు కనిపించటం లేదని ప్రయోగ పరీక్షలు చెబుతున్నాయి.

### వీటిల్లో దండిగా

గోబీపువ్వు, బ్రోకలీ, పచ్చి మిరప, క్యాప్సికం, క్యాబేజీ, బంగాళాదుంప, చిలగడ దుంప, టమోటా, పాలకూర, నిమ్మకాయ, ఉసిరి వంటి వాటిల్లో విటమిన్ సి దండిగా ఉంటుంది. పండ్ల విషయానికి వస్తే బత్తాయి, నారింజ, జామ, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ, కివీ వంటి వాటిల్లో బాగా లభిస్తుంది. కూరగాయలను వండితే.. ముఖ్యంగా నీటిలో మరిగిస్తే విటమిన్ సి మోతాదులు తగ్గుతాయి. అందువల్ల ఆవిరి మీద గానీ మైక్రోవేవ్ ఓవెన్‌లో గానీ ఉడికించటం మంచిది. మరీ ఎక్కువకాలం నిల్వ ఉంచినా, వెలుతురు సోకినా విటమిన్ సి క్షీణించే అవకాశముంది.

# ఈ షాట్ తాగితే చాలు.. గుండె అర్టెరీ బ్లాక్ అయ్యే ఛాన్సే లేదు..!



### కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది..

ఉసిరి పసుపు కలిపిన షాట్ తీసుకోవటం వల్ల మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోయి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. తద్వారా అర్టెరీ బ్లాక్ కాకుండా ఉంటుంది. ట్రై గ్లైజరైడ్స్ స్థాయిలను తగ్గిస్తుంది. పసుపు మంట సమస్యను తగ్గించేస్తుంది. రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. ఈ షాట్ తీసుకోవడం వల్ల బిపి అదుపులో ఉండి రక్తం గడ్డకట్టకుండా కాపాడుతుంది. స్ట్రెస్ మంచి ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆ రక్తనాళాలు నీరసించిపోతాయి. అయితే ఉసిరిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ పసుపులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరి గుణాలు కలిపి ఇవి ఎండోటేలియల్ పనితీరును కూడా మెరుగు చేస్తుంది. పసుపులో ఉండే కర్కుమీన్ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటుంది. ఇది నరాల పనితీరును మెరుగు చేస్తుంది. రక్తనాళాలను ఉపశమనం కలిగించే గుణం కలిగి ఉంటుంది.రక్తనాళాలు ఉపశమనం కలిగించడానికి నైట్రిక్ ఆక్సైడ్ ఎంతో ముఖ్యం ఇది రక్త సరఫరాను కూడా మెరుగు చేస్తుంది. కొన్ని నివేదికల ప్రకారం ఉసిరిలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు పెంచే గుణం ఉంది. పసుపు నైట్రిక్ ఆక్సైడ్ విడిపోకుండా కాపాడుతుంది. ఈ రెండు కలిపి బ్లడ్ ప్రెషర్ ని అదుపులో ఉంచుతాయి అయితే ఆక్సిటీవ్స్ స్ట్రెస్ రాకుండా కాపాడుకోవాలి. ప్రధానంగా కాలుష్యం, ప్రాసెస్ చేసిన ఆహారాలు తీసుకోవటం వల్ల ఫ్రీ రాడికల్ డామేజ్ అవుతుంది. దీంతో పాటుగా వ్యవస్థపై బలమైన ప్రభావం పడుతుంది. ఉసిరి, పసుపు తీసుకోవడం వల్ల ఇది మన గుండెకు ఒక షీల్డ్ ఇలా పనిచేస్తుంది. అర్టెరీ బ్లాక్ కాకుండా కాపాడుతుంది.

అర్టెరీ బ్లాక్ అవ్వడం వల్ల గుండెపోటు సమస్యలు వచ్చి ప్రాణాలు పోతున్నాయి. ఈ మధ్య కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటు సమస్యలు వస్తూనే ఉన్నాయి. ప్రధానంగా అర్టెరీ బ్లాక్ అనేది మనకు ముందుగా తెలియకుండా ఉంటుంది. ఒకేసారి హఠాత్తుగా సంభవించడంతో ప్రాణాలు పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే గుండె ప్రమాదాలు రాకుండా ఉండటానికి మన డైట్ లో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది అర్టెరీ గోడలు డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పసుపులో ఉండే కర్క్యుమీన్ నొప్పుల



సమస్యలను తగ్గించి రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే రెండిటిని కలిపి తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి

# పచ్చి బొప్పాయితో ఈ ప్రాణాంతక వ్యాధికి చెక్ పెట్టొచ్చు తెలుసా?

సాధారణంగా మనం పండిన బొప్పాయి తింటాం. అయితే పచ్చి బొప్పాయితో కూడా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. దీన్ని సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. పచ్చి బొప్పాయి తీసుకోవడం వల్ల ప్లేట్‌లెట్స్ స్థాయిలు హఠాత్తుగా పెరుగుతాయి. తద్వారా డెంగీ, మలేరియా త్వరగా తగ్గిపోతుంది. పచ్చి బొప్పాయిలో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ ఏ, విటమిన్ సి, ఇమ్యూనిటీ వ్యవస్థను బలపరుస్తుంది. తద్వారా సీజనల్ జబ్బుల నుంచి బయట పడేస్తుంది. ఇందులో పొటాషియం, ఫోలేట్ కూడా ఉంటుంది. పచ్చి బొప్పాయి మంచి ఎలక్ట్రో లైట్ ని కూడా సమతులం చేస్తుంది. బొప్పాయిలో పప్పెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. దీంట్లో ఇది ప్రోటీన్ విడగొట్టడంలో సహాయం చేస్తుంది. జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిలో ఎక్కువ శాతం ఫైబర్ ఉండటం వల్ల బరువు నిర్వహణలో ఉంటుంది. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉండటం వల్ల ప్రాణాంతక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడతారు.

### జీర్ణ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో జీర్ణ ఆరోగ్యానికి సహాయపడే ఎంజైమ్ ఉంటుంది. దీని పప్పెయిన్ అనే ఎంజైమ్ ఉంటుంది. ఆహారాన్ని విడగొట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా జీర్ణ ఆరోగ్యానికి సహాయపడుతుంది. అంతేకాదు పచ్చి బొప్పాయిని చాలా రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన పేగు కదలికలకు సహాయపడుతుంది. ఇందులోని ఫైబర్ దీర్ఘకాలిక మలబద్ధక సమస్యకు చక్కని రెమిడీ.

### బరువు నిర్వహణ..



మీరు బరువు తగ్గాలనుకుంటే పచ్చి బొప్పాయిని సలాడ్ రూపంలో తీసుకోండి. ఇందులో క్యాలరీలు, తక్కువ ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి కడుపు నిండిన అనుభూతి ఎక్కువ సమయం పాటు కలుగుతుంది. తద్వారా అతిగా తినకుండా ఉంటారు. పచ్చి బొప్పాయి సలాడ్ లేకపోతే సైడ్ డిష్ లో కూడా తినవచ్చు.

### యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ..

పచ్చి బొప్పాయిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇందులో ప్రధానంగా విటమిన్ సి ఫ్లేవనాయిడ్స్ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది మంట సమస్యను తగ్గిస్తుంది. ప్రాణాంతక ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉంటుంది. ఈ పచ్చి బొప్పాయి రెగ్యులర్ గా తినడం వల్ల గుండె ఆరోగ్యంతో పాటు ఆర్థరైటీస్ సమస్యలు కూడా మంచి రెమిడీ.

### చర్మ ఆరోగ్యం..

పచ్చి బొప్పాయిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. దీంతో చర్మ సాగే గుణం అందిస్తుంది. త్వరగా వృద్ధాప్య ఛాయలు ముఖంపై కనిపించవు. యాంటీ ఆక్సిడెంట్లు కలిగి ఉండటం వల్ల ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి స్కిన్ డ్యామేజ్ కాకుండా కాపాడుతుంది. పచ్చి బొప్పాయి సలాడ్ రూపంలో తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా మెరుస్తూ ఉంటుంది. పచ్చి బొప్పాయిని జ్యూస్ రూపంలో తినవచ్చు. నేరుగా తినలేని వారు సలాడ్ రూపంలో తీసుకోవచ్చు. ఈ పచ్చి బొప్పాయి అని సులభంగా తయారు చేసుకోవచ్చు. ఒక పచ్చి బొప్పాయి ముక్క తీసుకొని అందులో టమాటాలు, క్యారెట్, బీన్స్ ఏదైనా సాస్, నిమ్మరసం పిండుకొని కాస్త చక్కెర వేసుకొని తీసుకోవాలి. ఇది రుచికరంగా ఉండటం మాత్రమే కాదు ఆరోగ్యకరం కూడా.



# మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?

మధుమేహం ఉన్నవారు చికెన్ తింటే మంచిదా?మధుమేహం ఉన్నవారు ఆహారం విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి. జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ముఖ్యమైన అంశం. ఎలాంటి ఆహారం తీసుకోవాలి..? ఎలాంటివి తీసుకోవద్దు అన్నదానిపై వారు ప్రత్యేక అవగాహన కలిగి ఉండటం చాలా ముఖ్యమంటున్నారు వైద్య నిపుణులు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతున్నట్లయితే, మీరు చికెన్ తినాలా అని మీరు ఆలోచిస్తూ ఉండవచ్చు. అన్నింటికంటే మధుమేహ వ్యాధిగ్రస్తులు తరచుగా కొన్ని రకాల మాంసాన్ని తీసుకోకుండా ఉండాలని వైద్యులు సలహా ఇస్తారు. కానీ చికెన్ రెడ్ మీట్ కాదు కాబట్టి తినడం సురక్షితమని వైద్యులు సలహాలు ఇస్తున్నారు. మీరు దీన్ని ఎలా సిద్ధం చేస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీరు డయాబెటిస్ డైట్‌లో భాగంగా చికెన్‌ని ఎలా, ఎందుకు తినవచ్చో తెలుసుకోండి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు చికెన్ ఎలా ఉపయోగపడుతుంది. తెలుసుకోవలసిన ముఖ్య అంశాలు చికెన్‌లో




లీన్ ప్రోటీన్ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. చికెన్ మీ ఆకలిని అరికట్టడంలో సంతృప్తిని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. సరైన పద్ధతిలో ఉడికించినప్పుడు చికెన్ మీ రక్తంలో చక్కెర స్థాయిలు చాలా వేగంగా పెరగకుండా ఉంచడంలో మీకు సహాయపడుతుంది. చికెన్‌లో కొన్ని విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. ఇవి అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. ఇది బరువు నిర్వహణకు కూడా మద్దతు ఇస్తుంది. ఇది తరచుగా మధుమేహంతో ముడిపడి ఉన్న సమస్య.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.